జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 21 విశాఖపట్నం బుధవారం 28 సెప్టెంబరు 2022 8 పేజీలు వెల : 5.00

# ఆర్గానిక్ పాల ఉత్పత్తిపై దృష్టి సారించాలి

## ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి



తాడేపల్లి : ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇవాళ పశు సంవర్ధక శాఖపై అధికారులతో సమీక్ష జరిపారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షలో పశువుల ఆసుపత్రులు, పశువులకు బీమా, ఫ్యామిలీ డాక్టర్ వంటి వైద్యసేవలు తదితర అంశాలపై అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛమైన పాల ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు. పురుగుమందులు, రసాయనాలు ఎక్కువగా వాడటం వల్ల వివిధ రూపాల్లో జంతువుల దాణాలోకి ప్రవేశించి అక్కడి నుంచి పాలలో వాటి అవశేషాలు బయటపడుతున్నాయని సీఎం జగన్ చెప్పారు. అందువల్ల స్వచ్ఛమైన పాల ఉత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు అమూల్ సంస్థ ఆధ్వర్యంలో పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పాలు, గుడ్లు తినడం వల్ల చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని, అయితే అదే పాలలో రసాయనాల అవశేషాల వల్ల చిన్నారుల ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితులు వస్తున్నాయన్నారు. పశు సంవర్ధక శాఖలోని అసిస్టెంట్ పోస్టుల భర్తీని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే, పశుసంవర్ధక విధానాలపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు ప్రత్నామ్నాయం ఆదాయం పొందేందుకు పశుపోషణ చేపట్టాలని సూచించాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. మండలం ఒక యూనిట్‌గా తీసుకుని ప్రతి చోటా వెటర్నరీ వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమగ్ర ప్రణాళిక అమలుచేయాలన్నారు. వచ్చే నెలలో మరిన్ని పశు అంబులెన్సులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, పశుసంవర్ధకశాఖ స్పెషల్ సీఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య, ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ ఆర్ అమరేంద్రకుమార్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారం తోనే

## భావి భారత భవితవ్యం: గూడూరి సీతామహాలక్ష్మి



విశాఖపట్టణం (ప్రజాపాలన ప్రతినిధి ): భారతదేశ భవిష్యత్తు మొత్తం బహుజనులదేనని బహుజన రాజ్యాధికారం సాధించినప్పుడే అది సాధ్యం అని, బహుజనులకు రాజ్యాధికారం కృషి చేస్తుంది ఒక్క పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి మాత్రమే అన్నారు పార్స్ ఎపి రాష్ట్ర ఇంచార్జి గూడూరి సీతామహాలక్ష్మి. ఈ సందర్భంగా ఆమె విశాఖ లోని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కార్యాలయం లో మాట్లాడుతూ ఎవరైనా పార్స్ రాజకీయ విభాగం లో గానీ లేదా 47 అనుబంధ విభాగాల్లో గానీ బాధ్యతలు స్వీకరించే మిత్రులు తనను సంప్రదించాలని .సీతమ్మ పేట,రాజేంద్ర నగర్ లో ఉన్న స్నేహ కార్యాలయం మొదటి అంతస్తు లోని పార్స్ కార్యాలయం లో ప్రతి రోజూ నన్ను కలవటానికి వచ్చే మిత్రులకోసం ఉదయం 9 గంటల నుండి అందుబాటు లో ఉంటున్నానన్నారు.

(మిగతా 2లో..)

# ఏపీలో మరో మూడు రోజులు వానలు: ఐఎండీ



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 4.5 కి.మీ వరకు విస్తరించి ఉన్నందున మంగళవారం నుంచి మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ మేరకు అమరావతిలోని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అధికారులు ప్రకటన విడుదల చేశారు. రానున్న మూడు రోజుల్లో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు కోస్తాంధ్రలో పలుచోట్ల, రాయలసీమలో ఒకటి రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు వైఎస్ఆర్ కడప జిల్లా సింహాద్రిపురంలో అత్యధికంగా 8.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవగా, ఎచ్చెర్లలో 7.6, మనుబోలులో 7.4, మారేడుమిల్లిలో 6.1, బాలాయపల్లిలో 5.8, విజయవాడ, గుడివాడలో 5.3, రావికమతంలో 4.6, రావికమతంలో 4.6 సెం.మీ. పెదకూరపాడు, మామిడికుదురు, బుక్కపట్నం, నూజివీడులో 4.4 సెం.మీ. వర్షం కురిసింది. ప్రజలు అవసరం ఉంటేనే ఇళ్లు విడిచి బయటకు రావాలని అధికారులు విజ్ఞప్తిచేస్తున్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా ఇంటిపట్టునే ఉండాలని సూచిస్తున్నారు.

## రాజస్థాన్ సంక్షోభం : ఢిల్లీ చేరుకున్న సచిన్ పైలట్..



న్యూఢిల్లీ : రాజస్థాన్‌లో నాయకత్వ మార్పు వ్యవహారం రాజకీయ రగడకు దారితీసిన నేపథ్యంలో కీలక నేత సచిన్ పైలట్ మంగళవారం ఢిల్లీకి చేరుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీతో సచిన్ పైలట్ సమావేశం కానున్నారు.మరోవైపు గెహ్లాట్. పైలట్ వర్గీయుల మధ్య సయోధ్య కుదిర్చేందుకు జైపూర్‌లో పర్యటించిన కాంగ్రెస్ పరిశీలకులు మల్లికార్జున్ ఖర్గే, అజయ్ మాకెన్‌లు మరికాసేపట్లో సోనియా గాంధీతో సమావేశమై రాజస్థాన్‌లో పార్టీ వ్యవహారాలపై లిఖితపూర్వక నివేదికను అందించనున్నారు. ఇక సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్ నాథ్ సైతం రాజస్థాన్‌లో పార్టీ వర్గాల నడుమ నెలకొన్న విభేదాలను పరిష్కరించేందుకు రంగంలోకి దిగారు.ఇక పార్టీ అధ్యక్ష పగ్గాలను గెహ్లాట్ చేపడితే ఆయన స్థానంలో సచిన్ పైలట్‌కు సీఎం బాధ్యతలు అప్పగిస్తే వ్యతిరేకిస్తామని 80 మందికి పైగా గెహ్లాట్ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఆదివారం పార్టీ హైకమాండ్‌కు తెగేసి చెప్పడంతో గెహ్లాట్ తీరుపై అధిష్టానం మండిపడుతోంది.

## ధ్వజారోహణంతో తిరుమలలో ..

# బ్రహ్మోత్సవాలు ప్రారంభం



తిరుమల :శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తిరుమల గిరులన్నీ శ్రీనివాసుడి నామస్మరణతో మార్మోగిపోయాయి. ధ్వజారోహణంతో సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్లు ఆలయ ప్రధాన పూజారి ప్రకటించారు. 9 రోజుల పాటు ఈ బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయి. ఈ తొమ్మిది రోజులు తొమ్మిది రకాల వాహనాలపై స్వామివారు తిరుమల మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. కరోనా నేపథ్యంలో రెండేండ్ల పాటు బ్రహ్మోత్సవాలు ఏకాంతంగా జరిగాయి. మీనలగ్నంలో ధ్వజారోహణంతో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. ముక్కోటి దేవతలను స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడమే ధ్వజారోహణంగా సెలవిస్తుంటారు వేదపండితులు. ఈ కార్యక్రమానికి విశేష సంఖ్యలో భక్తజనం హాజరై కనులారా తిలకించి పులకించిపోయారు. రెండేండ్ల తర్వాత బ్రహ్మోత్సవాలను భక్తుల మధ్య నిర్వహిస్తుండటంతో తిరుమల గిరులు భక్తులతో నిండిపోయింది. స్వామివారిని తిలకించేందుకు వచ్చిన భక్తులకు టీటీడీ సిబ్బంది అన్నదాన ప్రసాదాలను పంపిణీ చేశారు. అధికారులు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కేవలం సర్వదర్శనం మాత్రమే కొనసాగిస్తున్నారు. రాత్రి 8 గంటలకు స్వామి వారికి ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనంపై మాడ వీధుల్లో శ్రీదేవీ భూదేవీ సమేత మలయప్ప స్వామి సంచరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు.బ్రహ్మోత్సవాల నేపథ్యంలో శ్రీవారి ఆలయంతో పాటు రంగనాయకుల మండపం విద్యుత్ దీపాల వెలుగుల్లో మెరిసిపోయింది. ఆలయం లోపల వివిధ పువ్వులతో అందంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు 3,600 మంది పోలీసులు బందోబస్తులో పెట్టారు. వీరికి తోడుగా టీటీడీ విజిలెన్స్ అధికారులు, సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉంటున్నారు. వచ్చే నెల 1 వ తేదీన అత్యంత ముఖ్యమైన గరుడ వాహన సేవ జరుగనున్నది. ఈ వాహన సేవకు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు భక్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరవుతారని అధికారులు భావిస్తున్నారు.

# మంగళగిరి ఎయిమ్స్ కు నీళ్లేవి?:చంద్రబాబు



ప్రజాపాలన ప్రతినిధి,: సీఎం జగన్‌పై ట్విట్టర్ వేదికగా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పించారు. జగన్, మంత్రులు పథకాల గురించి గొప్పలు చెప్పుకోవడం పక్కనపెట్టి, మంగళగిరి ఎయిమ్స్‌కు నీటి సరఫరాపై దృష్టి పెట్టాలని సూచించారు.కనీసం..నీటి వసతి కూడా కల్పించలేని ప్రభుత్వాన్ని ఏమనాలని ప్రశ్నించారు. లేఖ రాసినా పరిష్కరించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎయిమ్స్‌కు నీటి వసతిపై కేంద్రమంత్రులు ప్రశ్నించినా స్పందించని జగన్..అన్ని వైద్య కళాశాలలు తామే తెచ్చామని శాసనసభలో అసత్య ప్రచారం చేసుకోవడం దారుణమని పేర్కొన్నారు.

# 'నోట్ల రద్దు' పిటిషన్‌లపై నేడు సుప్రీంకోర్టులో విచారణ



న్యూఢిల్లీ: నోట్ల రద్దు రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై సుప్రీంకోర్టు నేడు వాదనలు విననున్నది. జస్టిస్ అబ్దుల్ నజీర్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం పిటిషన్‌లపై రేపు విచారణ చేపట్టనున్నది. పిటిషన్‌లపై ప్రాథమిక వాదనలు విన్న అనంతరం ధర్మాసనం తిరిగి సమగ్ర విచారణ చేపట్టబోయే తేదీని ఖరారు చేసే అవకాశం ఉన్నది.ప్రధాని నరేంద్రమోదీ 2016 సెప్టెంబర్ 8న పాత రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేశారు. పాత రూ.500 నోటుకు బదులుగా కొత్త నోటును తీసుకురాగా, పాత రూ.1000 నోటును పూర్తిగా రద్దుచేశారు. దాని స్థానంలో రూ.2000 నోటును తీసుకొచ్చారు. అయితే ఈ నోట్ల రద్దు కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగదు కోసం నిత్యం బ్యాంకుల ముందు బారులు తీరాల్సి వచ్చింది.ఈ క్రమంలో నోట్ల రద్దును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్‌లపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. 2016, డిసెంబర్ 16న తదుపరి దర్యాప్తును రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీచేసింది. కానీ, రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుకు ఇప్పటిదాకా సమయం పట్టింది.



## జిల్లాలోని 25 మండలాల ఎంపిడిఓలు వారి మండలాల పరిధిలో స్పందన అర్జీలు నూరు శాతం పరిష్కరించాలి



బాపట్ల జిల్లా ప్రజాపాలన సెప్టెంబర్: 27.:అర్జీదారునికి స్పందన సెల్ నుండి నేరుగా ఫోన్ చేసి మీ సమస్య పరిష్కారం అయిందా లేదా అని అడుగుతున్నారు.నా సమస్య పరిష్కారం కాలేదని ఒక్కరు కూడా చెప్పడానికి వీలు లేకుండా ఎంపిడిఓలు బాధ్యతతో పని చేయాలి.ఒక్క అర్జీ పెండింగ్ లో పెట్టినా సదరు ఎంపిడిఓ పై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం,గ్రామ సచివాలయాల్లో సేవలు ఇంకా మెరుగుపడాలి. సిబ్బందిలో సమయపాలన, నిబద్దత, ఓర్పు సహనం, విధులపట్ల మక్కువ పెరగాల్సిన అవసరం ఉంది.ఇకపై ప్రతి మంగళవారం జిల్లాలోని సచివాలయాల పనితీరుపై సమీక్ష చేపడతాం..జూమ్ సమీక్షలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడడం జరిగింది.

## కోర్టు ఆదేశాల మేరకు తోటపల్లి క్వారీని పరిశీలించిన ఏలూరు రేంజ్ డీఐజీ



నూజివీడు సెప్టెంబర్ 27 (ప్రజా పాలన ప్రతినిధి): ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో గల క్వారీలో అక్రమ మైనింగ్ పై హైకోర్టులో పిటిషన్ దాఖలైన నేపథ్యంలో మంగళవారం ఏలూరు రేంజ్ డీఐజీ పాల్ రాజు, క్వారీని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మైనింగ్ అధికారులతో చర్చించి, క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాత, తదుపరి నివేదికను కోర్టుకు సమర్పించనున్నట్లు డీఐజీ తెలిపారు. క్వారీ మైనింగ్ లో అక్రమాలు ఏ మేరకు జరిగాయన్నది మైనింగ్ శాఖ, వారితో కలిసి తనిఖీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మైనింగ్ లో ఎటువంటి అక్రమాలు చోటు చేసుకున్న కోర్టు ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు డీఐజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ, నూజివీడు డి.ఎస్.పి శ్రీనివాసులు, సిఐ అంకా బాబు, ఆగిరిపల్లి ఎస్సై చంటిబాబు,పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికారం తోనే భావి భారత భవితవ్యం: గూడూరి సీతామహాలక్ష్మి

(మొదటి పేజీ తరువాయి)

బయట జిల్లాల్లో పార్స్ సమావేశాలకి హాజరయ్యే తేదీలు తప్ప మిగిలిన అన్ని రోజులు విశాఖలో పార్స్ రాష్ట్ర కార్యాలయం లో అందుబాటు లో ఉంటానని తెలిపారు..బహుజన రాజ్యాధికారం సాధించి తీరాలి అన్న పట్టుదల,స్థిరమైన సంకల్పం,కార్య దక్షత ఉన్న బహుజన కార్యకర్తలు..ప్రగతి శీల వాదులు ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కార్యాచరణ ప్రణాళిక ను ముందుకు తీసుకు పోవటానికి కదలి రావాలని పిలుపు నిచ్చారు.ఫూలే అంబేద్కర్ మహనీయులు మనందరి కోసం తమ జీవితాలే ధార పోశారని,మనువాదానికి ఎదురొడ్డి పోరాడారన్నారు. కుల, మత,వర్గ రహిత సమసమాజం కోసం పరితపించారని,అణచివేత,వివక్షత, అసమానత,దోపిడీ ,హింస .,ఆకలి,కన్నీరు,అవమానాలు లేని మానవులందరూ సమాన హోదాతో బ్రతికే ఒక మానవీయ సమాజాన్ని నిర్మించాలని కలలు కన్నారని తెలిపారు.సమత,మమత,మానవీయత మూర్తీభవించిన విశ్వ మానవ ప్రేమను మనకు అందించారు. అటువంటి ఆ మహనీయుల స్ఫూర్తి తో అశేష పీడిత ప్రజల విముక్తి కోసం సుదీర్ఘ కాలంగా పోరాడుతున్న నిబద్ధత,నిజాయితీ,నిస్వార్థ త్యాగ మూర్తులకు పార్స్ వేదిక మీకు స్వాగతం పలుకుతుందని.చిన్న చిన్న సంఘాలుగా రాయితీలు కోసం కాదు రాజ్యాధికారం కోసం పోరాడుదాం అన్నారు .. శ్రమికులమంతా ఒక్కటై పనిచేద్దామని ..తర తరాల బానిసత్వం,మనువాద కుల సంకెళ్లను భూస్థాపితం చేద్దామన్నారు.. కుల మతాల అడ్డు గోడలను బద్దలు కొడదామని.విశ్వ జనీన ప్రేమతో ఏక మవుదాం, మన అందరి లక్ష్యం బహుజన రాజ్యాధికార లక్ష్యమే కాబట్టి ఆలస్యం చేయకుండా ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి లో భాగం కండి అని సీతామహాలక్ష్మి బహుజన, పిలుపు నిచ్చారు.

## రాజాబాబుఆధ్వర్యంలో ఉప్పలగుప్తం దళిత యూవకులు జనసేన పార్టీ లో చేరికలు



అమలాపురం(ప్రజాపాలన):ఉప్పలుగుప్తం మండలంలో దళిత యువకులు జనసేన పార్టీ అమలాపురం అసెంబ్లీ ఇన్చార్జ్ శెట్టిబత్తులరాజాబాబు ఆధ్వర్యంలో పార్టీలో భారీగా చేరారు.ఉప్పలుగుప్తం తెలుగుదేశం పార్టీకి చెందిన చేవల రాజేంద్రప్రసాద్, పెయ్యల కళ్యాణ్ బాబు నాయకత్వంలో పలువురు టిడిపి, వైసీపీ కి చెందిన దళిత యువకులు ఇంచార్జ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.పవన్ కళ్యాణ్ ఈ రాష్టానికి ముఖ్యమంత్రి కాబోతున్నారని, పార్టీ సిద్ధాంతాలు నచ్చి అనేకమంది పార్టీలో చేరుతున్నారనిముఖ్యంగా అంబేడ్కర్ ఆశయాలు ముందుకు తీసుకువెళ్తున్న పవన్ కళ్యాణ్ ,జనసేన వైపు అన్ని వర్గాల ప్రజలు పార్టీకి ఆకర్షితులౌతున్నారని ఇంచార్జ్ రాజాబాబు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంపీటీసీ తాళ్ల రవి, ముత్తాబత్తుల శ్రీను, పితాని సుబ్బారావు, పెయ్యల నరసింహ మూర్తి, బూల కిషోర్ బాబు, అయితాబత్తుల రామకృష్ణ, సురేష్ ,కొల్లు సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఎంఎంఎస్‌లో ప్రతిభ చూపిన విద్యార్థి ని "కాసుల ఈశ్వరి "ని అభినందించిన "ఎపిటిఎఫ్ (1938)



గుంటూరు 27 సెప్టెంబరు ప్రజా పాలన ప్రతినిధి: శేకూరుగుంటూరు జిల్లా చేబ్రోలు మండలం జి.ప.ఉన్నత పాఠశాల శేకూరు నందలి 9వ తరగతి విద్యార్థి ని కాసుల ఈశ్వరి ఈ సంవత్సరం జరిగినఎన్ఎంఎంఎస్ పరీక్ష లో విశిష్ట ప్రతిభను కనబరిచిన కాసుల ఈశ్వరి ని ఎపిటిఎఫ్ (1938) ఉపాధ్యయు సంఘ వారి ఆద్వర్యంలో అభినందించారు .ఈ కార్యక్రమం నకు అధ్యక్షత వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సుబ్బారావు మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి వచ్చి,కష్ట పడి ,అంకిత భావం తో నిరంతర శ్రమించి, మంచి స్దానం సాదించడం గ్రామానికి, పాఠశాల కు గర్వకారణం అన్నారు.ముఖ్య అతిథి గా హాజరైన ప్రధానోపాధ్యాయులు శ్రీ కేసన సత్యనారాయణ ప్రసాద్ మాట్లాడుతూ గత సంవత్సరం గాలి రవి ,ఈ సంవత్సరం కాసుల ఈశ్వరి లు ఎన్ఎంఎంఎస్ నందు స్దానం సంపాదించుట మన అందరికి గర్వకారణం అని అన్నారు.జిల్లా నాయుకులు గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మట్టి లో మాణిక్యాలు ఉంటాయన్న దానికి ఈశ్వరే నిదర్శనం అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడ ఎన్ఎంఎంఎస్ లో ఉపకార వేతనం పొందడం,గొప్ప విషయం, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు శ్రీ అమిరిశెట్టి నరేంద్ర గారు మాట్లాడుతూ ఈ ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్దులకు సంవత్సరానికి 12,000/- చొప్పున నాలుగు సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వ మే ఇస్తుందనీ తెలిపారు.సహా ప్రధానోపాధ్యాయులు బత్తుల ముత్యాల రావు మాట్లాడుతూ విద్యార్థులు పోటితత్వం ను అలవర్చుకొని,ఇటువంటి ప్రతిభా పురస్కారాలు ద్వారా అభివృద్ధి లోకి రావాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి కాసుల చిరంజీవి కి పుస్తకాలు, పెన్నులు తో పాటు బోకేను అందజేసారు. ఈ కార్యక్రమం లో పి.యస్.కె.కోటేశ్వరరావు, సత్యకాంత్ బాబ్జీ, ఇసూఫ్ ఖాన్,వసంత లక్ష్మీ,కల్యాణి రాధ,దాసరి శ్రీనివాసరావు, వి.వి.డి కిషోర్, జయసుధ, సి.అర్.పి.శివశంకర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభకు భారీగా తరలివచ్చిన ఆర్ఎంపీ వైద్యులు




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి :సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ సభను విశాఖపట్నం రుషికొండ సాయి ప్రియ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు సుమారు 1200 మంది పైబడి సంఘాల ప్రతినిధులతో పాటు ఆర్ఎంపి వైద్యులు భారీగా తరలివచ్చి వాళ్ళ యొక్క సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుంచి సేవలు అందిస్తున్న కూడా ఇప్పుడు వరకు సరైన గుర్తింపు లేదు ప్రభుత్వం తరఫున సహకారం అయితే ఉంది కానీ పూర్తి సహకారం లేదని చెప్పారు. 429 జి వో నూ, అప్పటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేస్తూ గ్రామీణ వైద్యులకు మూడు సంవత్సరాల శిక్షణతో పాటు వారికి ధ్రువీకరణ పత్రం అందజేస్తామన్నారు కానీ ఆయన మరణాంతరం గ్రామీణ వైద్యులను పట్టించుకునే నాధుడే లేదు, జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో సంఘ ప్రతినిధులు కలిసి మళ్లీ ఆ జీవో ని పున నిర్మించాలని, కోరారు దానికి స్పందించిన అప్పటి జగన్మోహన్ రెడ్డి నేను అధికారంలోకి రాగానే దానిని మళ్లీ అమలుపరుస్తానని చెప్పారు కానీ దాని గురించి ఇప్పటివరకు పూసే లేదు, 429జీవో సారాంశం, వెయ్యి గంటలు శిక్షణ తరగతులు నిర్వహించి, వారికి సర్టిఫికెట్ అందజేయాలి. గ్రామీణ వైద్యులకి ప్రభుత్వం తరఫునుంచి ఎటువంటి గుర్తింపు లేదు ఖర్చు లేకుండా నిస్వార్థంగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వం తరఫునుంచి ఎలాంటి సపోర్టు లేదని వాపోతున్నారు. ప్రభుత్వానికి ఎటువంటి ఖర్చు లేకుండా భారం కాకుండా 30 రూపాయలు కూడా రాత్రి పగలు తేడా లేకుండా ప్రజలు ఇంటి వద్దకు వెళ్లి వైద్యం అందిస్తున్న కూడా ఏ విధంగా కూడా, ఏమీ లేదని గ్రామీణ వైద్యులంతా కూడా ఒకే యూనియన్ గా ఏర్పడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అవసరమైతే భారీ ర్యాలీ చేయాలని ఈ యొక్క కార్యక్రమంలో సూచించారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాకు 2000 మంది వరకు గ్రామీణ వైద్యులు ఉన్నారని, 429 జీవోను మళ్లీ కూడా పునరుద్ధించాలని, ఆర్ఎంపీలకు సరైన గుర్తింపు ఇవ్వాలని, రాష్ట్రంలో సుమారు 30 లక్షల వరకు ఆర్ఎంపీలు ఉన్నారని తెలియజేశారు, కరోనా సమయంలో కూడా ఆర్ఎంపీలు ప్రాణాన్ని పణంగా పెట్టి కార్పొరేట్ వైద్యం కంటే మెరుగైన వైద్యం అందించాలని ఈ ప్రభుత్వం ఆర్ఎంపీలను మోసం చేసిందని డబ్బులు ఉద్యోగాలు అడిగామా మీ పథకాలను ఒక్క ఆర్ఎంపి అయిన వ్యతిరేకించార, మీ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నారు తప్ప మాకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని వాపోయారు. అలాగే రాష్ట్ర రాజధాని విజయవాడ అక్టోబర్లో వైద్యుల మనుగడ కోసం సేవల యొక్క ఉనికి ఆత్మస్థైర్యం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా గ్రామీణ వైద్యుల కోసం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని, నవంబర్లో ముఖ్యమంత్రిని కలుస్తామని ప్రభుత్వానికి గాని నాయకులకు గాని గ్రామీణ వైద్యులు వ్యతిరేకం కాదని తెలియజేశారు అలాగే ఆర్ఎంపీలకు డేటా ఎంట్రీ చేసి ప్రతి సంవత్సరం వారి యొక్క డేటాను అనుసంధానం చేస్తామని తెలియజేశారు ఆర్ఎంపీలే పరిస్థితిని ఇప్పటికైనా సరే ప్రభుత్వం గమనించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వేడుకున్నారు, ఆర్ఎంపీలు సమాజంలో కష్టపడుతున్న విధి విధానంపై కళ్ళకు కట్టినట్టుగా నాటికి రూపంలో ఒక ధారావాహిక , సాంసాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఐ ఎ ఏం డాక్టర్ న్ ఎల్ రావు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జివిస్ ప్రసాద్, ఫౌండేషన్ అధ్యక్షులు టి రాజ సిద్ధార్థ, జనరల్ సెక్రెటరీ కె బాబురావు, ట్రెజరర్ వెంకటేశ్వరరావు, స్టేట్ సెక్రెటరీ ఎం సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగం జోషి, రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ సుగుణేశ్వరి, భీమిలి కార్యదర్శి జి బి రాజు, ఆనందపురం అధ్యక్షులు నారాయణరావు, పద్మాభం మండల అధ్యక్షులు ఆర్ అప్పారావు, గ్రామీణ వైద్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ గెలుపుకై కృషి చేస్తా: మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పల్లెల



గోకవరం సెప్టెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి తెల:ుగు దేశం పార్టీ బలోపేతంలో భాగంగా యువతను ప్రోత్సహించి, వారికి పదవులను, బాధ్యతలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు,జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదగా మల్లవరం గ్రామానికి చెందినటువంటి పల్లెల. సురేష్ కు తెలుగు యువత ఉపాధ్యక్షుడు గా నియమించడం జరిగింది. నియమక పత్రం అందజేసి శాలువాతో సత్కరించడం జరిగినది.ఈ సందర్భంగా పల్లెల.సురేష్ మాట్లాడుతూ గోకవరం మండలాన్ని జ్యోతుల. నెహ్రూ ఎంతో అభివృద్ధి పరిచారని, ముఖ్యంగా తన స్వగ్రామమైన మల్లవరంను మోడల్ విలేజ్ గా తీసుకొని ప్రత్యేక శ్రద్ధతో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల, అంగన్వాడి,ఆరోగ్య భవనములు నిర్మించారని, మల్లవరంలో ప్రజలు కాలుబయట పెడితే అది సిమెంట్ రోడ్డు మీదనేనని, రాష్ట్రంలోనే మల్లవరంనకు ఒక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత జ్యోతుల నెహ్రూ కే దక్కుతుందని తెలిపారు. స్థానిక ఎన్నికలలో రాష్ట్రంలో అధికార పార్టీ ఎంత భయానక పరిస్థితులు సృష్టించినా మల్లవరం గ్రామంలో ప్రజలు తెలుగుదేశం పార్టీ సర్పంచ్ ను, ఒక ఎంపిటిసి ని గెలిపించుకున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో కుంటుపడిన అభివృద్ధిని జ్యోతుల నెహ్రూను తగ్గించుకోవడం ద్వారాగా సాధించవచ్చునని, జ్యోతుల నెహ్రూ గెలుపుకై గోకవరం మండలంలోని ప్రతి తెలుగుదేశం కార్యకర్తలు,నాయకులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. తనను గుర్తించి ప్రోత్సహించి మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు అందజేసిన జ్యోతుల నెహ్రూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం లోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొన్న కారు



వినుకొండ సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి):పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం మతుకుమల్లి గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వినుకొండలో విధులు నిర్వహించుకొని తిరిగి మతుకుమల్లి వెళ్లే మార్గంలో శావల్యాపురం వద్ద కర్నూలు గుంటూరు జాతీయ రహదారిపై వేగంగా వస్తున్న స్కార్పియో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. 108 సహాయంతో ఇరువురిని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్న శావల్యపురం పోలీసులు.

## వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 27: ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో కామినేని హాస్పటల్స్ వైద్య నిపుణులు చికిత్సలు అందజేశారు.గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాల్లో భాగంగా గుడ్ మెన్ పేట బాలుర వసతి గృహంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ వైసీపీ ప్రసాద్ శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో కామినేని హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ పి శివప్రసాద్, డాక్టర్ వై సునీత, శ్రీ ఐ కేర్ నేత్రానిపుణులు డాక్టర్ అజయ్ కుమార్ చికిత్సలు అందజేశారు. ఖరీదైన వైద్య చికిత్సలను ఉచితంగా అందించేలా మెగా వైద్య శిబిరాలు నిర్వహించిన ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ సభ్యులను ముఖ్య అతిథి ప్రసాద్ అభినందించారు. శిబిరంలో పాల్గొన్న పేదలకు ఉచితంగా మందులు ఇవ్వడమే కాక, అవసరమైన వారికి కళ్ళజోళ్ళు కూడా పంపిణీ చేస్తామని అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకర్ మాజీ గవర్నర్ పి.చంద్రశేఖర రావు, రామకృష్ణ, బోగ్గారపు తిరుపతయ్య, అర్జా ప్రసాద్, దండమూడి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కారంపూడి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అలంకరణ మాత అన్నపూర్ణేశ్వరి దేవి



కారంపూడి...సెప్టెంబర్27...ప్రజాపాలన..ప్రతినిధి..: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు శ్రీ మాత అన్నపూర్ణేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు వేద మంత్రాలతో దేవస్థానంలో కన్నుల పండుగ శ్రీదేవి శరన్నవరాత్రులు ఉత్సవములు జరుగుతున్నాయని పది రోజులపాటు కుంకుమ పూజలు జరుగుతాయని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు చీతీరాల వెంకట కోటేశ్వరరావు తెలిపారు.

## వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ




కొల్లూరు 27 సెప్టెంబరు ప్రజా పాలన ప్రతినిధి :గుంటూరు సాంఘిక సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ మెరుగు నాగార్జున ఆశీస్సులతో అలానే వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో మేము ఎంపిటిసి సభ్యులుగా ప్రజా ఆమోదంతో ఎన్నిక అయ్యి నేటికీ ఈ సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజలకి ప్రజాప్రతినిధిగా సేవ చేయాలనే ఉద్దేశంతో కొల్లూరు మండలం లోని ఎంపీటీసీ సభ్యులు అందరూ కలిసి ముందుగా ఎమ్మార్వో ఎండిఓ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కేక్ కట్ చేసి తిప్పలకట్ట లోని ఆశ్రమ వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు ఇవ్వడం జరిగింది చిలుమూరు ఎంపీటీసీ సభ్యులు అమెరి శెట్టి శ్రీధర్ నేతృత్వంలో వైస్ ఎంపీపీ కనపర్తి మాణిక్యమ్మ , రాంబాబు, బొల్లా నవరత్నం, ప్రవీణ్ ,గరిక నీలిమా కో ఆప్షన్ సభ్యులు షేక్ బాజీ ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ, సాంబశివరావు ,పులి పట్ల ఆనంద్ కిషోర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతంగి రత్నకుమార్ ,వివిధ శాఖ అధికారులు మండల రెవెన్యూ అధికారి అలాగే వారి సిబ్బంది మండల పార్టీ కన్వీనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



బాపట్ల జిల్లా ప్రజాపాలన సెప్టెంబర్:27.బాపట్ల టౌన్ మునిసిపల్ సమావేశ మందిరంలో ఏర్పటుచేసిన అన్ని జిల్లాలోని బ్యాంకుల మేనేజరులతో సమీక్ష సమావేశం లో బ్యాంకు వారికి పలు సూచనలు చేస్తున్న బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్.

## ఫాబ్ ఆధ్వర్యంలో చేయూత



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి :ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) ఆధ్వర్యంలో జ్ఞానాపురం లో ఉన్న మదర్ థెరిసా వృద్ధాశ్రమంనకు ఇరవై ఐదు వేల రూపాయలు ఆర్థిక సహకారం ఫాబ్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా ఫాబ్ ప్రతినిధులు మాట్లాడుతూ భీమిలీ పరిసర ప్రాంతాల్లో అవసరాలను గుర్తించి తమ వంతు సాయంగా వృద్ధాశ్రమాలకు అనాధ శరణాలయాలకు చిన్న చిన్న ఆర్థిక సహాయాలు అందించడంతో పాటు పలు సేవాకార్యక్రమాలు చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని సేవా కార్యక్రమాలు ప్రతి మనిషికి మంచి తృప్తినిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాబ్ ప్రతినిధులు సన్నీ కాళ్ళ, సూర్య శ్రీనివాస్ ముసునూరి, దేవానంద్ , ఎన్ శ్రీనివాస్, బంగార్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి ఆకలి తీర్చటమే అన్నా క్యాంటీన్ లక్ష్యం: మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట సెప్టెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి: ప ట్టణంలో 75 రోజులుగా పేదవారికి పట్టెడన్నం పెట్టే ఉ ద్దేశంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి అన్నార్థులకు ఆహారాన్ని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అందిస్తు న్నారు అదే క్రమంలో మంగళవారం రోజు కూడా మా జీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యం లో పేదలకు అన్నదానం చేశారు ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హై కమాండ్ రాష్ట్ర వ్యాప్తంగా పేదవారి ఆకలి తీర్చాలని గొప్ప సం కల్పంతో చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమానికి గ త ప్రభుత్వ హయాంలోనే కొనసాగించారని ప్రభుత్వం మారిన తరువాత ఈ అన్నా క్యాంటీన్ ని మూసివే యడం జరిగిందని పేదవారికి పట్టెడన్నం దూరం అవు తుందనే ఉద్దేశంతో తిరిగి మరల ప్రారంభించామని ఆయన తెలిపారుఆంధ్రప్రదేశ్ కు అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించుకుం టూ మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ శ్రీ పద్మనాభుని కుటుంబరావు అన్న క్యాంటీన్లో అన్న ప్ర సాదం ఏర్పా టు చేశారన్నారు ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, ఎలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, కేళి నాగే శ్వరరావు, గెల్లా వైకుంఠేశ్వరరావు, కర్ల జోజి, మారేప ల్లి శౌరి, కొర్రకూటి సైదులు,సర్వేపల్లి శ్రీను, యాట వెం కయ్య, కంచేటి గోపి,రాంబాబు తదితరులు పాల్గొ న్నారు

## అక్క, చెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపేందుకే వై యస్సార్ చేయూత: ఎమ్మెల్యే మొండితోక జగన్ మో హనరావు





నందిగామ సెప్టెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ చే యూత పథకానికి మూడో విడత చెక్కుల పంపిణీ కా ర్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే జగన్మోహన్ రావు చేతుల మీదగా జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చే స్తున్న వైయస్సార్ చేయూత పథకం ఎస్సీ-ఎస్టీ -బీసీ -మైనారిటీ పేద అక్కచెల్లెమ్మల భవితను మార్చునుం దని , మహిళా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప నిచేస్తుందన్నారుఈ పథకం ద్వారా 45 నుంచి 60 ఏ ళ్ల వయసున్న అక్క చెల్లెమ్మలకు ఏడాదికి 18,7 50ల చొప్పున నాలుగేళ్లలో రూ.75 వేల ఆర్థిక సహాయం అందుతుందన్నారుప్రభుత్వం అందిస్తున్న సాయానికి తోడు ఆయా పథకాలు ,బ్యాంకుల నుంచి రుణాలు అందించి మహిళలను ఔత్సాహిక వ్యాపారులుగా మార్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుం దని తెలిపారు , ప్రభుత్వం అందిస్తున్న సాయం వల్ల మహిళల ఆర్థిక సాధికారత పెరుగుతుందని దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సైతం మెరుగుపడుతుందని అన్నారుఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రె డ్డి అడుగులు వేస్తున్నారని ,ఇప్పటికే 90 శాతం మేర హామీలు అమలు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ ,వైస్ ఎంపీపీలు ,జడ్పిటిసి ,పలు గ్రామ స ర్పంచులు ,ఎంపీటీసీ సభ్యులు ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , డ్వాక్రా మహిళలు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతి ఇంటికీ మంచినీటి కొళాయి కనెక్షన్లు ఏర్పాటుచేసి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం నియోజకవర్గంలోని 30 గ్రామాలకు సంబంధించిన 64 నివాస ప్రాంతాలకు ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రూ. 20 కోట్ల ఐదులక్షల నిధులను జలజీవన్ మిషన్ పథకంలో మంజూరు చేయగా భీమవరం మండలం పెదగరువు గ్రామపంచాయతీ పరిధిలోని చినగరువులో ఈ పనులకు సంబంధించి మంగళవారం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహ రాజు అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీటిని అందిస్తామని అన్నారు. ఈ పథకంలో భాగంగా భీమవరం నియోజకవర్గంలో మొదటి విడతగా రూ 20 కోట్ల ఐదు లక్షల నిధులు మంజూరు కాగా, రెండవ విడతగా మరో 26 కోట్ల నిధులు మంజూరు చేసే విధంగా ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపడం జరిగిందని అన్నారు. మొదటి విడత పనుల ప్రారంభానికి చినగరువులో శ్రీకారం చుట్టామని అన్నారు. సుమారు106 కిలోమీటర్ల మేర పైపులైన్లను వేయడం,13 ఓ హెచ్ ఆర్లను నిర్మిస్తామని, 13 ఎస్ఎస్ ఫిల్టర్లను నిర్మిస్తామని, నాలుగు సంపు వెల్ ను నిర్మిస్తామని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికే 98.5 ఐదు శాతం అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చారని అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా చంద్రబాబు ప్రజలను, రైతులను, మహిళలను, విద్యార్థులను నిలువునా మోసంచేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలని నవరత్న పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఒకపక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని దీంతో ప్రతిపక్షాలు తమ మనుగడ కోసం ప్రభుత్వంపై లేనిపోని బురదను చల్లడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. తాను ఎన్నికల సమయంలో ఈ గ్రామంలో పర్యటించినప్పుడు ఇక్కడ ప్రజలు తాగునీటి సమస్యను తనదృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడి ప్రజల కోరిక మేరకు సుమారు రూ కోటి వ్యయంతో ఓ హెచ్ ఆర్, రెండు సంపులను నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ రామస్వామి, డిఈ ధనానంద్, తహసిల్దార్ వై రవికుమార్, జేఈ కనకారావు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచులు రావూరి లాజరు, కోళ్ల బాలకృష్ణ, నాగిడి నారాయణస్వామి, రాట్నాల స్వామి, రామాని శివాజీ వర్మ, తిరుమాని శ్రీనివాస్, గూడూరి ఓంకార్, కేతా నాగబాబు, జల్లా కొండయ్య, జుత్తిగ దుర్గారావు, ఎంపీటీసీలు బొల్లంపల్లి శ్రీనివాస చౌదరి, బొమ్మిడి కొండరాజు, తిరుమాని తులసిరావు, వెలుగు అధికారులు వేణుగోపాల్, అమీరున్నిసా, నాయకులు పోలిశెట్టి దాసు, గొలగాని సత్యనారాయణ, చిన్నమిల్లి నాగన్న, అల్లూరి కృష్ణంరాజు, శ్రీరాంపురం ఫణిరాజు, కలిదిండి మురళీకృష్ణ రాజు, గొట్టుముక్కల ధర్మరాజు, పద్మరాజు, నాగరాజు, శ్రీనివాసరాజు, కడలి ధర్మారావు, నూకల కనకారావు, తిరుమాని ధనుంజయ, కోడె యుగంధర్, మద్దాల రమణ, పేరిచర్ల సత్యనారాయణ రాజు, ఏఎస్ రాజు ,షద్రక్, కారేపల్లి మోహన్, వీరవాసరం మండలానికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# డెంగ్యూ బాధితులకు కొవ్వలి పరామర్శ



నరసాపురం సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని 31వ వార్డు చినమామిడిపల్లిలో డెంగ్యూ వ్యాధితో అనారోగ్యం పాలైన కుటుంబాలను నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు మంగళవారం ఇంటింటికి వెళ్లి డెంగ్యూ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన 180 మంది రోగులకు బ్రెడ్డు, మల్టీ విటిమిన్ ట్యాబ్లెట్లు, కివీ పండ్లను అందజేశారు. బాధితులకు తాను అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ పట్టణంలో మున్సిపాలిటీ కుళాయిల ద్వారా అందిస్తున్న తాగునీటిలో చినమామిడిపల్లి ప్రాంతం చుట్టూ ఉన్న పంట పొలాలలోని మురుగునీరు కలవడంతో మంచినీరు కలుషితం అవడం వలన ఈ ప్రాంత ప్రజలు అనారోగ్యాల పాలయ్యారని అన్నారు. ప్రభుత్వం వెంటనే డెంగ్యూ బాధితులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే కొవ్వలి ఫౌండేషన్ ద్వారా తమవంతు సేవలు అందిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జీ, సంకు భాస్కర నాయుడు, పాలూరి ప్రసాద్, చెక్కల సత్యదేవ్, కోటిపల్లి కన్నబాబు, ముస్కుడి రవి, రాజబాబు, కోటిపల్లి గోపాలరావు, భోగిరెడ్డి ముత్యం , గుగ్గిలపు సూర్యనారాయణ, పొన్నమండ మురళి, మల్లాడి మూర్తి, జక్కం కాశీ, గునిశెట్టి రామకృష్ణ, బర్రె మురళి, కొవ్వలి ఫౌండేషన్ వాలంటీర్లు పంజా అవిన్ కుమార్, పంజా దినేష్ కుమార్, వర్మ, మంచిగంటి రామకృష్ణ , బెల్లంకొండ హరి, బెల్లంకొండ రాయుడు, లంకలపల్లి వినోద్, మంచిగంటి బాబా, పరిమి రాకేష్, పరిమి సాయి, వర్ధినీడి నాగరాజు, మంచిగంటి వరప్రసాద్, పాలూరి మనోహర్, మండపాల బన్నీ, దొమ్మ చింటు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామలక్ష్మిని కలిసిన రజక సాధికార కమిటీ



భీమవరం, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) : తేదేపా రాష్ట్ర బిసి రజక సాధికార కమిటీ రాష్ట్రసభ్యుడు, రాష్ట్ర రజకజనసేవ సంఘం గౌరవ అధ్యక్షుడు నడిపూడి సూర్యనారాయణ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరిజిల్లా రజక సాధికార కమిటీ కన్వీనర్ నడిపూడి కృష్ణ కమిటీ సభ్యులతో జిల్లా తెదేపా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ప్రతిరోజు అన్ని వర్గాల ప్రజలతో మమేకమైన రజక కులస్తులకు చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం ద్వారా వృత్తి పనిముట్లు, ఆర్థిక సహాయం అందించామని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ కులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటుచేసి బీసీలకు ఎటువంటి సహాయాన్ని అందించకపోగా కార్పొరేషన్ చైర్మన్లకు, డైరెక్టర్లకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. రజక సాధికార కమిటీ రాష్ట్రసభ్యుడు నడిపూడి సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రజకులను ఐక్యంచేసి బీసీ కులాలతో కలిసి పనిచేస్తూ పార్టీపటిష్టతకు కృషిచేస్తూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేంత వరకు అవిశ్రాంత పోరాటం చేస్తామని తెలిపారు. జిల్లా కన్వీనర్ నడిపూడి కృష్ణ మాట్లాడుతూ జిల్లా సాధికార కమిటీలో నియమించినందుకు పార్టీ అధినేత చంద్రబాబు, పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు, సాధికార కమిటీ చైర్మన్ కొల్లు రవీంద్ర, జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి పోలిట్ బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణ, శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, ఎమ్మెల్సీలు అంగర రామ్మోహన్ రావు, మంతెన వెంకట సత్యనారాయణరాజు, నియోజవర్గ ఇన్చార్జులు ఆరుమిల్లి రాధాకృష్ణ, పొత్తూరి రామాంజనేయరాజు, వలవల బాబ్జి, ఇతర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు బెండమూరిలంక రామారావు, అమినవరపు వెంకటరమణ, అంజురి శ్రీనివాస్, చేదివాడ కృష్ణ, బట్టవల్లి నాగరాజు, వేమవరపు శ్రీనివాస్, ధర్మవరపు ప్రసాద్, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, శీలం శ్రీనివాస్, గుగ్గిలపు రామకృష్ణ, తామాడ విజయ్ కుమార్, యాసరపు రామఅప్పారావు, గుగ్గిలపు బాల, భీమవరపు బాబురావు పాల్గొన్నారు.

## కలువ పువ్వులకు వెళ్లి వ్యక్తి మృతి

గోకవరం సెప్టెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి :గోకవరం గ్రామంలోని వెలగల దిబ్బకు చెందిన కోర్పు కిరణ్ కుమార్ (31) అనే వ్యక్తి తాపీ పని చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో కిరణ్ కుమార్ కు ఆరోజు తాపీ పని లేకపోవడం వల్ల వెలగల దెబ్బ శివారు లోని ఎర్ర చెరువు వద్దకు వెళ్లి కలువ పువ్వుల కోసం చెరువులోకి దిగి,చెరువులో పడి చనిపోయినట్లు స్థానికులు గోకవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు అందుకున్న గోకవరం పోలీస్ ఏఎస్ఐ శ్రీనివాస్, కిరణ్ కుమార్ మృతి పై కేసు నమోదు చేసి కిరణ్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## నూతన సచివాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినఎమ్మెల్యే మొండితోక జగన్ మోహనరావు



వీరులపాడు సెప్టెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి మం డలపరిధిలోని తాటిగుమ్మి గ్రామంలో రూ.40 లక్షల అంచనా విలువతో నూతనంగా నిర్మించనున్న గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులకు శాసనసభ్యు లు జగన్ మోహన్ రావు మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ముఖ్యమం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నా రు , ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ఇళ్ల ముంగి టే అందించేందుకు గ్రామ వాలంటీర్ ,గ్రామ వార్డు స చివాలయ వ్యవస్థను రూపొందించారని తెలిపారు ,ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టే ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీ లను ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తున్నారన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి గత ప్రభుత్వం మో సం చేస్తే అధికారంలోకి వచ్చిన నెలల వ్యవధిలోనే లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కల్పించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబె ట్టుకున్నారని పేర్కొన్నారు , గ్రామ సచివాలయాల ద్వారా దాదాపు 500 కు పైగా సేవలను అందించడం జరుగుతుందని ,ముఖ్యంగా 72 గంటల్లో సమస్య ప రిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభు త్వం తీసుకుంటుందన్నారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి , కోటేరు లక్ష్మి , జడ్పిటిసి కీర్తి సౌజన్య , మండల పార్టీ అధ్యక్షులు ఆవుల రమేష్ బాబు ,ఎంపీటీసీ ,షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షెహనాజ్ బేగం ,సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు


ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484


Activate Windows

# ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 28, సెప్టెంబరు 2022


## 'ఐదురోజుల ఆట'లోనే అందం, ఆనందం!

కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ సభ్యుడుగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో అన్ని మ్యాచ్‌లను వీక్షించేందుకు నాకు ఉచిత ప్రవేశం లభిస్తుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ విషయంలో ఈ హక్కును నేను ఎన్నడూ వినియోగించుకోలేదు. ఐపీఎల్‌కు సంబంధించి నాకు ఒకే ఒక్క జ్ఞాపకం ఉన్నది. అది 2008 సంవత్సరం నాటిది. బెంగళూరులోని ఒక రెస్టారెంట్‌లో టెలివిజన్ స్క్రీన్‌పై షేన్‌వార్న్ కనిపించాడు. స్పిన్ బౌలర్స్‌లో మహా ప్రతిభావంతుడు అయిన షేన్‌వార్న్ టెస్ట్ క్రికెట్ నుంచి విరమించుకున్న రోజులవి. మళ్లీ ఆయన బౌలింగ్ నైపుణ్యాన్ని కొత్తగా చూసే అవకాశం లభించింది. ఆసక్తితో కొంచెంసేపు టెలివిజన్ ముందు నిలబడ్డాను. మహేంద్ర సింగ్ ధోనీకి ఆయన వేసిన మూడు బాల్స్‌ను వీక్షించాను. బౌలింగ్ మహేంద్ర జాలమది! 2022 ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో ఏ మ్యాచ్‌నూ ప్రత్యక్షంగా కాదు కదా, కనీసం టెలివిజన్‌పై కూడా చూడలేదు. క్రికెట్ అనురక్తిలో ఉన్నప్పుడు యూట్యూబ్‌లో వార్న్ సంస్మరణ సమావేశాలను వీక్షించాను (ఈ టోర్నమెంట్ ప్రారంభమవడానికి మూడు వారాల ముందు ఆయన కీర్తి శేషుడయ్యారు). వార్న్‌పై మనసు నిండా అభిమానంతో మైక్ అథర్టన్, అలెన్ బోర్డర్, మెర్వ్ హ్యూస్, బ్రియాన్ లారా తదితరులు ఆయనకు అర్పించిన నివాళులు వింటూ సాంత్వన చెందాను. మరొకసారి షేన్‌వార్న్ బౌలింగ్ పాత క్లిప్‌లను యూట్యూబ్‌లో చూశాను. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, మే నెలల్లో నాకు క్రికెట్ అంటే పూర్తిగా షేన్‌వార్న్ వీడియోలను వీక్షించడమే. మే మాసాంతంలో ఐపీఎల్ టోర్నమెంట్ ముగిసింది. అసలైన క్రికెట్ ప్రారంభమయింది. జూన్‌లో నాకు ఇంగ్లాండ్‌లో అకడమిక్ బాధ్యతలు ఉన్నాయి. నేను ఆ దేశానికి వెళ్లినప్పుడే లార్డ్స్ టెస్ట్ మొదలయింది. ఆ ప్రతిష్ఠాత్మక టెస్ట్ మ్యాచ్‌కు టీమ్ ఇండియా అర్హత సాధించకపోవడం వల్ల అది నన్ను మరింతగా ఆకట్టుకుంది. క్రీడా సంబంధ అభిరుచులకు సంబంధించి, వయస్సు పెరుగుతున్న కొద్దీ నాలో జాతీయవాద అభిమానాలు తగ్గిపోతున్నాయి. నా సొంత దేశం ఆడకపోవడం వల్ల లార్డ్స్ టెస్ట్‌ను కేవలం సౌందర్యాత్మక ఆనందానికి వీక్షించవచ్చు కనుక, ఆ వీక్షణం నాకు మరవలేని ఆహ్లాదాన్ని సమకూర్చింది. మే నెల ఆఖరి రోజున నేను లండన్ చేరాను. జూన్ 3న లార్డ్స్ టెస్ట్ ప్రారంభమయింది. అప్పటికి నాకు విమాన ప్రయాణ బడలిక తగ్గిపోయింది. మొదటి రోజు మ్యాచ్‌ను చూసేందుకు నాకు టికెట్ లభించలేదు. ఆ రోజున 17 వికెట్లు పడిపోయాయి. రెండో రోజున లార్డ్స్‌కు వెళ్లాను. న్యూజిలాండ్ క్రికెటర్లు మిచెల్, బ్లండెల్ అద్భుతమైన బ్యాటింగ్ చేశారు. మూడో రోజు ఇంగ్లాండ్ టీమ్ ప్రతిభాపాటవాలను వీక్షించాను. ఆ టీమ్ విజేత అవగలదనే భావన కలిగింది. నాలుగో రోజు లార్డ్స్‌కు వెళ్లలేకపోయాను. అదే రోజున ఇంగ్లాండ్ టీమ్ తన గెలుపు లక్ష్యాన్ని సులువుగా నెరవేర్చుకున్నది. వలసవాద వ్యతిరేక భారతీయుడుగా నేను ఇంగ్లాండ్ టీమ్‌ను అభిమానించకూడదన్న మాట నిజమే. చాలా అరుదుగా మాత్రమే టీమ్ ఇంగ్లాండ్ వైపు ఉన్నాను కూడా. కానీ, ఈ ఏడాది లార్డ్స్ టెస్ట్ అందుకొక మినహాయింపు. జో రూట్ నా అభిమాన క్రికెటర్లలో ఒకడు కావడమే అందుకు కారణం. నేను ప్రప్రథమంగా అతని ఆటను తొలిసారి భారత్‌లో ఆడినప్పుడు చూశాను. అప్పుడు అతని వయసు 21 సంవత్సరాలు. ఇంగ్లాండ్ టీమ్ భారత్ పర్యటనలో ఉండగా అతడు మధ్యలో వచ్చి చేరాడు. నాగపూర్‌లో అతని టెస్ట్ క్రికెట్ జీవితం ప్రారంభమయింది. వాతావరణంలోనూ, వ్యక్తిత్వంలోనూ నాగపూర్ రూట్ సొంత పట్టణం యార్క్‌షైర్‌కు పూర్తిగా భిన్నమైనది. నాగపూర్ మ్యాచ్‌లో అతను భారతీయ స్పిన్నర్లను చాలా ప్రశాంతంగా, సమర్థంగా ఎదుర్కొని తన జట్టు విజయానికి విశేషంగా దోహదం చేశాడు (భారత్‌లో పర్యటిస్తున్న జట్టు టెస్ట్ సిరీస్‌ను పూర్తిగా గెలుచుకోవడం అదే చివరిసారి). తదాది నేను జో రూట్‌ను క్రికెటర్‌గా, వ్యక్తిగా అభిమానిస్తూ వస్తున్నాను. క్రీజ్‌కు వచ్చిన క్షణం నుంచి రూట్ పూర్తిగా ఆటలో నిమగ్నమవుతాడు. అతని అద్భుతమైన స్ట్రోక్స్, ముఖ్యంగా కవర్ డ్రైవ్, బ్యాక్ కట్‌ను నేను ఎన్నటికీ మరిచిపోలేను. బ్యాటింగ్‌లోనే కాదు ఫీల్డింగ్‌లో కూడా రూట్ ఆరితేరిన ఆటగాడు. ఆఫ్ స్పిన్‌తో వికెట్లు తీసుకోవడంలో అతడి సామర్థ్యం నన్ను అబ్బురపరుస్తుంది. ఇప్పటికీ అతడు నవ యవ్వన యువకుడుగా కనిపించడం కూడా నా విశేషాభిమానానికి ఒక కారణం. గత జూన్‌లో లార్డ్స్‌లో రూట్ ఆట చాలా రమ్యంగా ఉంది. చెప్పవలసిన విశేషం ఏమంటే, చాలాకాలం తరువాత టీమ్ కెప్టెన్‌గా కాకుండా టీమ్‌లో ఒక సాధారణ సభ్యుడుగా రూట్ ఆడాడు. అయితేనేం, తన జట్టు విజయానికి అసాధారణంగా తోడ్పడ్డాడు. జూన్ మూడో వారంలో బెంగళూరుకు తిరిగి వచ్చాను. ప్రయాణ బడలిక తీరిన తరువాత చిన్నస్వామి స్టేడియంకు వెళ్లాను. గతంలో 41 ఛాంపియన్‌షిప్‌ల విజేత అయిన ముంబై టీమ్, ఇంతవరకూ ఒక్క టోర్నమెంట్ కూడా గెలుచుకోని మధ్యప్రదేశ్ టీమ్‌కు వ్యతిరేకంగా ఆడుతున్నది. ముంబై తొలుత బ్యాటింగ్ చేసింది. 374 పరుగులు సాధించుకుంది. గతంలో పద్మాకర్ శివాల్కర్ లాంటి వాళ్లు దాని తరపున బౌలింగ్ చేసినప్పుడు విజయాన్ని సాధించడానికి ఈ స్కోరు సరిపోయి ఉండేది. రెండో రోజు లంచ్ అనంతరం స్టేడియంకు వెళ్లాను. మూడోరోజూ పూర్తిగా ఆ మ్యాచ్‌ను వీక్షించడంలోనే గడిపాను. మధ్యప్రదేశ్ ఆటగాళ్లు అమిత స్థైర్యంతోనూ, దృఢ సంకల్పంతోనూ ఆడడాన్ని గమనించాను. జాగ్రత్తగా ఆడే యశ్ దూబే, ప్రతిభా సంపన్నుడు శుభమ్ శర్మ, సాహసి రజత్ పటీదార్‌లు తమ బహుళ నైపుణ్యాలతో ఆడి వీక్షకులను అలరించారు. ఐదో, చివరి రోజు మ్యాచ్‌ను పూర్తిగా వీక్షించాను. ఆరు వికెట్లతో మధ్యప్రదేశ్ జట్టు విజయం సాధించింది. ఛాంపియన్ షిప్‌ను మధ్యప్రదేశ్ గెలుచుకోవడం అదే మొదటిసారి. ఆట అయిన తరువాత విజయానంద డోలికల్లో కోచ్ చంద్రకాంత్ పండిట్‌ను ఆటగాళ్లు తమ భుజాల మీద ఎక్కించుకుని తీసుకువెళ్లారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విజేతలు, విజితులు అద్భుతంగా ఆడిన మ్యాచ్‌ను వీక్షించడాన్ని మించిన ఆనందం మరేముంటుంది? నేను మధ్యప్రదేశ్ వైపు మొగ్గుచూపాను. ఇరవై మూడు సంవత్సరాల క్రితం ఇదే స్టేడియంలో రంజీ ఫైనల్‌లో చంద్రకాంత్ పండిట్ కెప్టెన్సీలో మధ్యప్రదేశ్, కర్ణాటకపై ఆడి ఓడిపోయింది. ఇప్పుడు మెగా ఛాంపియన్ ముంబైను మధ్యప్రదేశ్ ఓడించడం నాకు అపూర్వ ఆనందాన్ని కలిగించింది. దేశీయ క్రికెట్ టోర్నమెంట్స్‌లో సదా ముంబైయేతర టీమ్ ఏదైనా ఒకటి విజేత కావాలనేది నా ఆశంస. ఆగస్టులో ఒక ప్రసంగాన్ని వెలువరించేందుకు నేను ఇంగ్లాండ్ వెళ్లవలసి వచ్చింది. అప్పుడే లార్డ్స్‌లో మరో టెస్ట్ మ్యాచ్ జరిగింది. అతిథేయులు దక్షిణాఫ్రికాతో ఆడారు. ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతంగా ఆడి నూటయాభై పరుగులు సాధించింది గానీ ప్రయోజనం లేకపోయింది. దక్షిణాఫ్రికా టీమ్‌లోని ఐదుగురు బౌలర్లు ఎవరికి వారే విలక్షణ ప్రతిభావంతులు. ఈ ఐదుగురిలో మొదట చెప్పవలసింది రబాడ గురించి. పేస్, స్వింగ్‌లో మేటి. ఎన్‌గిడి, నోకియాలు కూడా పేస్ మాంత్రికులే. వారి బౌలింగ్ వేగం చూడవలసిందేగానీ చెప్పనలవికానిది. ఎడమ చేతి ఆటగాడు జాన్సన్‌లో వేగం తక్కువ. అయితే అద్భుతమైన స్వింగ్ అతని విలక్షణత. స్పిన్నర్ మహరాజ్ సైతం ఎడమ చేతి ఆటగాడు. జట్టు విజయానికి తోడ్పడిన క్రీడాకారుడు. ఈ ఐదుగురి నుంచి అద్భుతమైన ఆటను సాధించిన గొప్పదనం కెప్టెన్ డీన్ ఎల్గర్‌దే. బౌలింగ్, ఫీల్డింగ్‌లో అవసరమైన మార్పులు చేస్తూ తన జట్టుపైన, ఆటలో తటస్థించిన పరిస్థితుల పైన పూర్తి కమాండ్‌తో వ్యవహరించిన కెప్టెన్. అందుకే దక్షిణాఫ్రికా జట్టు విజేత

# గుర్రం జాషువా 127వ జయంతి ఉత్సవాలు



"గతం లేనిది వర్తమానం లేదు, వర్తమానం లేకుండా భవిష్యత్తు లేదు" అన్నాడు ఓ మేధావి. గతం– వర్తమానం– భవిష్యత్తు' ఇవి జాషువా సృష్టించిన సాహిత్యానికి ఉన్నాయి. అందుకే జాషువా నిలబడ్డాడు. సాహిత్యాన్ని ఈ సమాజంలో పరిమళింప చేశాడు చర్చకు తావించాడు. తానే చర్చ చెయ్ సమాజంలో ఉన్న అసమానతుల్ని ప్రశ్నించాడు. దోపిడీ సమాజం నుండి చిత్కారాలు ఎదుర్కొని సత్కారాలు పొందగలిగాడు. కనుక "ఈ కవీశ్వరుని పాదం తాకి నా జన్మ ధన్యం చేసుకున్నాను" అనగలిగారు ప్రముఖ కవి చల్ల పిల్ల వెంకటశాస్త్రి. అదికూడా జాషువా కాలికి గండ పెండేరం తొడిగి పై మాట చెప్పారు. దీన్నిబట్టి సాహితి మాగాణంలో' జాషువా' లేకుండా సాహిత్యాన్ని సృష్టించలేము, ఊహించలేము. జాషువా ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండలో సెప్టెంబర్ 28, 1895న జన్మించారు. లింగమ్మ, వీరయ్యలు జాషువా తల్లిదండ్రులు. తల్లి మాదిగ, తండ్రి యాదవ్ కులంలో పుట్టారు. జాషువా తల్లిదండ్రుల పెండ్లితో ఆ కులాలచే వారు దూరం పెట్టబడ్డారు. వారి పెండ్లిని, వారిని అప్పటి సమాజం ఈసడించుకున్నది. ఆ ఈసాడంపుల ప్రభావములో పెరిగారు జాషువా, తండ్రి వీరయ్య గొర్రెల కాపరి. పల్నాటి వీరగాథ, గొల్ల సుద్దులు చెప్పేవారు, జాషువా చదువుకునే రోజుల్లో సాటి విద్యార్థుల నుంచే గాక, ఉపాధ్యాయుల నుండి సైతం అవమానాలు ఎదుర్కొన్నాడు. ఆ అవమానాలు తట్టుకోలేక తిరుగుబాటు చేశాడు. ఒకసారి బడి పిల్లలతో దారి వెంట నడుస్తున్నప్పుడు ఒక వైశ్య కులానికి చెందిన బాలుడుతో పాటు మరికొందరు జాషువాను దూరముగా నడవమన్నారు. అవమానపరిచారు. తనను అవమానపరిచారని కోపంతో ఆ పిల్లలను కొట్టాడు. ఈ ఘటన గూర్చి తెలిసిన తల్లి జాషువాను సమదాయించింది. ఆనాడు ఉన్న ప్రమాదకర పరిస్థితుల్లో కొడుకును జాగ్రత్తగా ఉండమంది. జాషువా నాస్తికుడిగా రూపాంతరం చెందాడు. మేరీని 1910 లో పెళ్లి చేసుకున్నాడు. నెలకు మూడు రూపాయల జీతంపై మిషనరీ పాఠశాలలో పనిచేశాడు. గుంటూరులోని లూథరన్ చర్చి ద్వారా నడుస్తున్న ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో పదేండ్లు ఉపాధ్యాయుడిగా సేవలందించాడు. 1956– 60లో మద్రాసులోని రేడియో కేంద్రంలో ప్రొడ్యూసర్గా పనిచేశాడు. రెండో ప్రపంచ సంగ్రామ సమయంలో యుద్ధ ప్రచారకుడయ్యాడు. అంబేద్కర్, జాషువా 1925 నుండి తమ కులం మీద, అస్పృశ్యత మీద పోరాటం నడిపిన వారు. తాత్వికంగా, సాంస్కృతికంగా వీరు ఎంతో జ్ఞానాన్ని, వేదనని, ప్రయత్నమయాన్ని మనకు అందించారు. అస్పృశ్యులను తాత్వికులుగా మహాకవులుగా గుర్తించలేని భావ దారిద్ర్యం మన సమాజంలో ఇంకా ఉంది. కానీ ప్రపంచం మొత్తముగా అట్టడుగు నుండి వచ్చిన వారే జీవన శాస్త్రాలు అందించారు. మార్క్సిజాన్ని క్షుణ్ణముగా అధ్యయనం చేస్తే ఆయా కాల, దేశ స్థల పరిస్థితులను బట్టి పునాది అంశాలు మారుతాయి అనే అంశం అర్థమవుతుంది. అప్పుడు మూడు పాయలుగా సాహిత్యం ఉండేది. సాంప్రదాయకమైన పాయకు విశ్వనాథ ఆధిపత్యం వహించారు. ఆయన చాతుర్వర్ణ సిద్ధాంతాన్ని స్పష్టముగా తన కవిత్వంలో బోధించాడు. రెండు భావ కవిత్వం. కృష్ణశాస్త్రి నాయకుడు. వీళ్లు ఎక్కువ ఇంగ్లీషులోనే రొమాంటిక్ కవుల భావాజాలాన్ని, శైలిని అనుకరించారు. మూడవ పాయ అభ్యుదయ కవులు. వీరిలో శ్రీశ్రీ ప్రముఖుడు. శ్రీశ్రీ జీవితములో నిజాయితీ ఉంది. ఆయన ఏ కవిత ఎవరి నుండి తీసుకున్నది స్పష్టముగా చెప్పాడు. ఎక్కువ మార్క్సిజం ప్రభావం ఉన్న కవుల నుండి స్ఫూర్తితో రాశాడు. ఇక జాషువాకు అప్పటికి ఒక పీఠము లేదు. ఈయన ఏమన్నా వారసుడు. అందుకే ఒకసారి మన భరతమాత గురించి, ఎలా చెప్పాడో ఒకసారి చూద్దాం. ఉత్తమ గృహస్థరాలైన భరతమాతను భౌతిక, జ్ఞాన, సాంస్కృతిక, అధ్యాత్మిక సంపదల నుండి కొంత దానం చేయమని అన్ని దిక్కుల నుండి యాశిస్తున్నారు. అటువంటి అద్భుతమైన సంపదలను తమ కోసంగిన తల్లి భారతిని ప్రక్కన పెట్టి భారతీయులు వర్గ పోరాటాలతో, వర్ణ పోరాటాలతో, మత కలహాలతో, భాషా ద్వేషాలతో, అంత: కలహాలతో ద్వంస చిత్తులవుతున్నారని జాషువా కవి ఆవేదన పొందుతున్నాడు. దేశంలో జల సంపద, ఖనిజ సంపద, అటవీ సంపద, ఇంధన సంపద, సస్య సంపద, సాగర సంపద, పశు సంపద అపారంగా ఉంది, నీవు ఇచ్చిన ఈ సంపదను ఐకమత్యం లేక అనుభవించలేక పోతున్నాం అని కవి వాపోతున్నాడు. అంగట్లో అన్ని ఉన్నను అనుభవించలేని దుస్థితి మాది. ఈ కొరత లేకుంటే మీ సంతానమైన మేము మరింత అభివృద్ధి సాధించగలిగే వాళ్ళం కావున ఈ కొరతను పూరించి మమ్ము ఆదుకోమని జాషువా కవి భరతమాతను వేడుకొన్నాడు. జగతిలో మంచికి చెడుకి, శాంతికి విధ్వంసానికి, హింసకు అహింసకు ఎప్పుడు పోరాటం జరుగుతుంటుంది. ప్రపంచంలోని విలువైన ప్రతిదీ తన ఆధీనంలోకి రావాలని కాంక్షతో కొందరు వీరులు రక్తపాతాన్ని సృష్టించి రాజులు అవుతారు. ఇటువంటి రాజులు సహజముగా రాతి గుండెలో కలవారై ఉంటారు. వీరి పనులు కూడా అలాగే ఉంటాయి. బండ రాళ్లు పోగు చేస్తారు రాతి కోటలో కడతారు. శిలా శాసనాలు చేస్తారు. మరకత మాణిక్యాల వంటి విలువైన రాళ్లను, ఇతర రంగురాళ్లను పోగుచేసి ఆభరణాలుగా అలంకరించుకుంటారు. చివరిగా రాతి శిల్పాలుగా తమ విగ్రహాలను చెక్కించుకుంటారు. ఇదంతా వారి రాతి గుండెల నైజాన్ని ప్రతిపాలిస్తుంది. ప్రజలను పీడిస్తూ, ప్రజల రక్తం పిలుస్తూ తన కోర్కెలను తీర్చుకొనడానికి వికృత శేష్టాలు చేస్తూ ప్రజలను బానిసలుగా మార్చి ప్రతినిత్యం తన అధికారాన్ని పదులపరచుకొనే రాజు ఈ భూమండలాన్ని అయితే ఏలగలుగుతాడేమో గాని ప్రజల హృదయాలలో స్థానం సంపాదించుకోలేడు. అందుకే మానవ లోకములో ఎక్కడైతే ప్రేమ, దయ, కరుణ, పరోపకారం, శాంతియుత సహజీవనం ఉంటుందో అదే స్వర్గం. బతుకు తెరువు కోసం అనేక పనులు చేశాడు. స్థిరత్వం లేకుండా జీవితం గడిచింది. కానీ ఆయన సాహిత్యాన్ని మాత్రం వదిలిపెట్టలేదు. 1956లో మేరీ చనిపోయింది. ఏడాది తరువాత విమలమ్మను పెండ్లి చేసుకున్నాడు మేరీ. పిల్లల్లో పెద్దవాడు పద్మనాభం టీచర్. రెండోవాడు వలరాజు తండ్రిలాగే కవిత్వం రాశాడు. ఇద్దరూ ఆడపిల్లలు కాంతామని, పద్మావతి ల పెండ్లిండ్లు దళితులతోనే జరిగాయి. చిన్న కుమార్తె హేమలత లవణం తండ్రి మాటలోని నడిచింది. ప్రముఖ సంఘసంస్కర్తగా ఆమెకు పేరు ఉంది. కడుపునిండా కూడు, వడలి నిండుగ బెట్టకోరుచున్నదిపుడు భారతం ప్రజల కామితాలు పాటింపలేని స్వరాజ్యమేల, రామరాజ్యమే ల, అన్న సాహసి జాషువా, నేటి ప్రభుత్వాలకు ఇది వర్తిస్తుంది. జాషువా రచనలలో' గబ్బిలం' రచనకు ప్రత్యేక స్థానం ఉన్నది. అందులో కాశీదాసు మేఘసందేశములా గోచరిస్తుంది. గుడిలోకి దళితులకు ప్రవేశం ఉండదు. గబ్బిలం మాత్రం గుడిలోకి స్వేచ్ఛగా ప్రవేశిస్తుంది. అందుకే సందేశాన్ని యక్షుడు కాకుండా అంటరాని కులానికి చెందినవాడు తన సందేశాన్ని కాశీనాథునికి అందించమని గబ్బిలం సాధనముగా ఉపయోగించాడు. ఈ రచన 1941లో వచ్చింది. 1933లో కవిత విశారద, 1936 లో కవికోకిల, 1947లో కవి దిగ్గజ– నవయుగ కవి చక్రవర్తి, 1952లో మధుర శ్రీనాథ, 1964లో విశ్వకవి సామ్రాట్ లాంటి బిరుదులు వచ్చాయి. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, క్రీస్తు చరితకు 1964లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. 1964లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా నియమంతుడయ్యాడు. 1970లో ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. 1970లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారము అందజేసింది. జీవితం నాకు ఎన్నో పాఠాలు నేర్పింది. నా గురువులు ఇద్దరు. పేదరికం, కులమత బేధం, ఒకటి నాకు సహనాన్ని నేర్పితే, రెండవది నాలో ఎదిరించే శక్తిని పెంచిందే గాని బానిసగా మాత్రం మార్చలేదు. దారిద్రయాన్ని, కులమత భేదాన్ని కూడా చీల్చి నన్ను నేను మనిషిగా నిరూపించు నిరూపించుకోదలచుకున్నాను. వాటిపై కత్తి కట్టాను. అయితే నాది కత్తి కవిత. నా కత్తికి సంఘంపై దేశం లేదు. దాని విధానం పైనే దేశం" అని ప్రకటించాడు మన కవి జాషువా.


**చిన్నం కాళయ్య.**
**దళిత హక్కుల పోరాట సమితి,**
**తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి.**
**9966752164**


# ఈ విషాలు, విద్వేషాలకు విరుగుడులేదా?

హిందువులు, ముస్లింల మధ్య విభేదాలు తీవ్రమవుతున్న కొద్దీ పాలక పక్ష మెజారిటేరియన్ దృక్పథం మరింత దృఢమవుతుంది. 2024 లోక్‌సభ ఎన్నికలు ఆసన్నమవు తున్న తరుణంలో ఈ సత్యం అంతకంతకు తేటతెల్లమవుతోంది. అధిక సంఖ్యాక వర్గాల అనుకూల వాదం, మతతత్వ చీలికలు పరస్పరం బలపరచుకునే ఎన్నికల వ్యూహాన్ని భారతీయ జనతా పార్టీ ఆచరణలోకి తెస్తోంది. తద్వారా ఎన్నికల ప్రయోజనాలు అపరిమితంగా సాధించుకోవడమే జాతీయ అధికార పార్టీ లక్ష్యం. మతతత్వ వైషమ్యాలను రెచ్చగొట్టడంతో పాటు, అవి మరింతగా పెచ్చరిల్లిపోయేందుకు దోహదం చేసే మతతత్వ విరుద్ధ వాదనలను కూడా ఉపయోగించుకునే సౌలభ్యాన్ని సమకూర్చే ఒక విలక్షణ తర్కాన్ని మెజారిటీ వాదం ప్రయోగిస్తోంది. ఏమిటా విలక్షణత? అధిక సంఖ్యాకవర్గం ఆలోచనల్లో సందిగ్ధతను, హిందువులు, ముస్లింల మధ్య సరికొత్త సంప్రదింపులను నివారించడమే కాకుండా, మతతత్వ విభేదాలను పెంచుతున్న ప్రబల ప్రక్రియను పటిష్ఠం చేసి మరింతగా అమలుపరిచేందుకు తోడ్పడటమే! మతతత్వ కథనాలను సవాల్ చేయడంలో వాటి వ్యతిరేక వాదనలు విఫలమవుతున్నాయి. అధిక సంఖ్యాక వర్గాల అనుకూల వాదం నిర్దేశించినట్టుగా నిర్దిష్ట ప్రాచుర్యం, అర్థాన్ని పొందేలా మాత్రమే ఆ విరుద్ధ వాదనలు ప్రజల ముందుకు వస్తున్నాయి. ప్రతిపక్షాలు కేవలం మతతత్వ విరుద్ధ కథనాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం వల్ల ప్రయోజనమేముంది? అవి, అధిక సంఖ్యాక వర్గాల వారి ఆలోచనలను, మన స్థితిని మార్చగలగాలి. ఒక నవ పరివర్తనను సాధించితీరాలి. అటువంటి మతతత్వ విరుద్ధ కథనాలు ఏవీ ఇంతవరకు ప్రజారంగంలో లేనేలేవు. ఇక, ప్రతికూల ఫలితాలను ఇవ్వని విధంగా ఆ కథనాలను రూపొందించే యోచన, ప్రణాళిక గురించి చెప్పేదేముంది? ఈ అదనపు, నిర్దిష్ట లక్ష్యం లేకుండా వ్యాప్తిలోకి వస్తున్న మతతత్వ వ్యతిరేక వాదనలు బీజేపీని ఏమాత్రం కలవరపరచవు. నిజానికి అవి మతతత్వ ఎజెండాను మరింత పటిష్ఠంగా అమలు పరిచేందుకు దోహదం చేస్తున్నాయనే బీజేపీ భావిస్తోంది. ఇదొక నిష్ఠుర నిజం. రిపబ్లిక్ న్యూస్ ఛానెల్ అధినేత అర్నాబ్ గోస్వామి ఇటీవల ప్రతిపక్షాలకు ఒక ధర్మోపన్యాసం ఇచ్చారు. బిల్కిస్ బానోపై అమానుష అత్యాచారం చేసిన నేరానికి జైలు శిక్ష అనుభవిస్తున్న వారిని విడుదల చేసిన వైనం పైన, వారిని పూలదండలతో స్వాగతించడం పట్ల విపక్షాలు ఒక స్పష్టమైన ధర్మాగ్రహ వైఖరిని ఎందుకు వ్యక్తం చేయలేదని గోస్వామి నిలదీశాడు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సిపిఎంతో సహా వివిధ రాజకీయ పార్టీలు ఆ నేరస్థుల విడుదలను తీవ్రంగా ఖండించాయి. సిపిఎం, తృణమూల్ నేతలు ఆ నేరస్థులకు జైలు శిక్షను రద్దు చేయడానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్లు దాఖలు చేశాయి. అయితే ఆమ్ ఆద్మీ పార్టీ మౌనం వహించింది! ఇదేమి వైపరీత్యం? బిల్కిస్ బానోకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తే, తాము బీజేపీ పన్నిన రాజకీయ వలలో చిక్కుకుంటామేమోనని రాజకీయ పార్టీలు, బహుశా, భయపడి ఉంటాయి. అందునా గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ అంశంపై ప్రతిస్పందించడం ప్రమాదకరమని నేతలు విశ్వసించి ఉంటారు. 'లౌకికవాద' పార్టీలకు మౌనం అనేది ఒక స్వీయ ప్రయోజనకర సాధనమైపోయింది. మతతత్వ వ్యతిరేక వాదనల తీరుతెన్నులను తమకు అనుకూలంగా ఉపయోగించుకునే వెసులుబాటు బీజేపీ– ఆరెస్సెస్ లకు లభించడమనేది ప్రతిపక్షాల మౌనం పర్యవసానమేనని చెప్పితీరాలి. ముస్లింలపై జరుగుతున్న దురాగతాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ధర్మనిరతితో ప్రతిస్పందించడం లేదు. ఎందుకని? ప్రతిస్పందించకపోవడం వల్లే ఎన్నికల్లో తమ ప్రయోజనాలు నెరవేరుతాయని అవి విశ్వసిస్తున్నాయి! అయితే ఒక సామాజిక వాస్తవాన్ని విపక్షాలు విస్మరిస్తున్నాయి. అది సరికొత్తగా సంభవిస్తున్న సామాజిక పరిపర్తన. సమాజంలోనూ, ఓటర్ల ఆలోచనల్లోను చోటుచేసుకుంటున్న మార్పులు ఎన్నికల్లో జయాపజయాలపై గణనీయమైన ప్రభావాన్ని తప్పక నెరపుతాయి. ఇది కొట్టివేయలేని వాస్తవం. పైగా ప్రతిపక్షాల మౌనంలో ఒక ప్రమాదం అంతర్లీనంగా ఉంది. అన్నార్తులు, అవకాశాలు కొరవడిన అభాగ్యులు, అమానుషాల బాధితుల తరపున నిలబడని, మాట్లాడని రాజకీయ పార్టీల వల్ల ప్రయోజనమేమిటి? అవి అనవసరమని, వాటికి మద్దతు ఇవ్వడం దండగ అని సామాన్య ప్రజలు తప్పక భావిస్తారు. అంతేకాదు, తిరస్కరిస్తారు. భారత జాతీయ కాంగ్రెస్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న విషమ పరిస్థితి అదే. అటువంటి సంక్షోభంలోకి ప్రాంతీయ పార్టీలను సైతం నెట్టివేయాలని బీజేపీ ఇప్పుడు శత విధాల ప్రయత్నిస్తోంది. పౌరసత్వ సవరణ చట్టం, బిల్కిస్ బానో కేసు మొదలైన ముస్లింల సంబంధిత అంశాలు, సమస్యలపై ఆమ్ ఆద్మీ పార్టీ మౌనం వహిస్తోంది. విద్యా వైద్యాల సంక్షేమ వ్యవహారాల గురించి మాత్రమే ప్రస్తావిస్తోంది. సంక్షేమమే ఆప్ బలం అనే సత్యాన్ని బీజేపీ గుర్తించింది. కనుకనే ప్రధాని మోదీ ఇటీవల 'ఉచితాల సంస్కృతి'పై ధ్వజమెత్తారు. ఘర్షించుకుంటున్న భిన్న మతాల వారి మధ్య సమన్వయ సాధన అవకాశాలను సైతం స్వార్థప్రయోజనాలకు ఉపయోగించుకునే సౌలభ్యాన్ని పాలక పక్షానికి ప్రతిపక్షాల మౌన వ్యూహం సమకూరుస్తోంది. పాలకపక్ష నేతలు తొలుత విభేదాలను రెచ్చగొడుతున్నారు, ఆ తరువాత అధిక సంఖ్యాక వర్గాల వారిని హింసాత్మకదాడులకు పురిగొల్పుతున్నారు, ఆ దాడుల నుంచి మైనారిటీ మతస్థులను కాపాడగలిగేది తామేనని బాధితులను విశ్వసింప చేస్తున్నారు. 'థర్డ్ డిగ్రీ' పద్ధతులను ఉపయోగించడంలో పోలీసులు అనుసరించే పద్ధతులు సరిగ్గా ఇవే. ఒక పోలీసు అధికారి చిత్ర హింసలకు గురిచేస్తాడు, మరో అధికారి తియ్యగా, అనునయంగా మాట్లాడతాడు. నిస్సహాయుడైన బాధితుడు రాజీకి అంగీకరిస్తాడు.

# భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనం...

## వినాయకుడి గుడి వద్ద నుండి క్యూలైన్లోని భక్తులకు 30 నిమిషాల్లోనే అమ్మవారి దర్శనం... నేటి నుండి ఫుట్ స్కానర్ ద్వారా భక్తుల సంఖ్య నమోదు.... డిప్యూటీ సీఎం, దేవాదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ.

ఇంద్రకీలాద్రి విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై రెండవ రోజు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకారంలో కనకదుర్గమ్మ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారని మంత్రి అన్నారు. బాలారిష్టంగా దసరా నవరాత్రుల్లో మొదటి రోజు భక్తులకు ఎదురైన ఇబ్బందులను, పరిస్థితులను ముఖ్యంగా నెట్ వర్క్, క్యూ లైన్ లు, వగైరా లను సరిదిద్ది నేటి నుండి సక్రమంగా జరిగేలా అధికారులను ఆదేశించామన్నారు. ఫుట్ స్కానర్ ద్వారా భక్తుల సంఖ్యను నమోదు చేస్తామన్నారు. మొదటిరోజు జరిగిన లోటుపాట్లను సవరించి పటిష్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఇంద్రకీలాద్రి పై భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ, రెవెన్యూ,ముఖ్యంగా జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ, పోలీస్ శాఖలు సమన్వయంతో ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలించి మరింత తొరితవంతంగా అమ్మవారి దర్శనం జరిగేలా ఏర్పాట్లను పరిశీలించి అధికారులను ఆదేశిస్తున్నారన్నారు. పులిహోర, దద్ధోజనం, పొంగలి ప్రసాదంగా భక్తులకు ఉచితంగా పంపిణీ చేయటంతో విడిగా పులిహోర ప్రసాదం విక్రయం జరిగి ఉండకపోవచ్చు అని అన్నారు. నిన్నటి రోజున 60 వేల లడ్డూలు విక్రయం జరిగిందన్నారు. క్యూ లైన్ లు, ప్రసాద విక్రయాలపై భక్తుల అభిప్రాయాలు తెలుసుకోగా ఏర్పాట్లు బాగున్నాయంటూ సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. ఇంద్రకీలాద్రిపై మీడియాకు తగిన సమాచారంపై దేవాదాయ శాఖ నుండి పిఆర్వోను సమన్వయం చేసుకునేలా చర్యలు తీసుకుంటానని మంత్రి అన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా నిర్ణీత సమయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం నాలుగు గంటల నుండి సాయంత్రం 6:00 వరకు వరకు, అమ్మవారి దర్శనానికై మోడల్ అతిథి గృహంలో ప్రత్యేక బస్ ఏర్పాటు చేశామన్నారు. క్యూ లైన్ లలో భక్తులకు అమ్మవారి దర్శనం మరింత త్వరితంగా జరిగేలా మరిన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి అన్నారు. భక్తుల ఇబ్బందులు, ఏర్పాట్ల లోటుపాట్లపై తగు సూచనలు చేసిన ఎడల సరిదిద్ది అమలు చేస్తామని చెప్పారు. భక్తులకు సౌకర్యార్థం వారి సమయం వృధా కాకుండా తక్కువ సమయంలో దర్శనం కొరకు 500 రూపాయల టిక్కెట్ లు ప్రవేశపెట్టామని ఇది ఆన్ లైన్ లో లభిస్తాయని మంత్రి తెలిపారు. మంత్రితో పాటు ఆలయ ఈ ఓ డి. భ్రమరాంబ, స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్ రామచంద్ర మోహన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల ముంగిటకే సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ సెప్టెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: మం డలపరిధిలోని ఐతవరం గ్రామంలో మంగళవారం ఉ దయం "గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ సం క్షేమ పథకాలను -పనితీరును వివరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జన సంక్షేమమే లక్ష్యం గా పని చేస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్నారని ,లోటు బ డ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపిస్తూ అభివృద్ధి -సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన చేస్తూ దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా స్థానం సంపాదిం చారని తెలిపారు , గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్ర జాప్రతినిధులను -అధికారులను ఏకం చేసి ప్రజల్లోకి వెల్లి సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్క రించే విధంగా గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్ర మాన్ని రూపొందించారని తెలిపారు , అధికారులంతా గ్రామాల్లోకి వచ్చి ప్రజల ఇళ్ళ ముందు నుంచుని పరి పాలన చేస్తున్న విధానానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున అభినందనలు వస్తున్నాయన్నారు , అనంతరం సచి వాలయ సిబ్బంది -వాలంటీర్ల పనితీరుపై గ్రామస్తుల ను ఆరా తీశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నా యుడు ఉదయలక్ష్మి ,వైస్ ఎంపీపీ అన్నం పిచ్చయ్య ,మండల పార్టీ అధ్యక్షులు శివ నాగేశ్వరరావు ,ఐలపో గు రామయ్య , కంచల ఎంపిటిసి సభ్యుడు, తదితరు లు పాల్గొన్నారు

## పాస్టర్లకు నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయి: కె.డి.సి.సి బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్



నందిగామ సెప్టెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి:మాగ ల్లు గ్రామంలోని ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరమునందు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరి గినది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ హాజరై మాట్లా డుతూ ఏటిపట్టు గ్రామాలలోని క్రైస్తవసంఘాలకు,పా స్టర్లకు నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, పాస్టర్లు అందరికీ అందుబాటులో ఉంటానని తెలియ జేశారు. ఈ సమావేశానికినేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్, ఎన్టీ ఆర్ జిల్లా అధ్యక్షులు హానోకు, మండల అధ్యక్షులు జోసఫ్, ఏటిపట్టు గ్రామాల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షు లు మోషే, జకరయ్య, ఏసుబాబు, ఇశ్రాయేలు, జగదీ ష్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జనసేన మొగల్తూరు మండల కమిటీ నియామకం

నరసాపురం, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గం లోని మొగల్తూరు మండల జనసేన పార్టీ కమిటీని జనసేన పార్టీ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ మంగళవారం ప్రకటించారు. మొగల్తూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడిగా కొల్లాటి గోపీకృష్ణ, ఉపాధ్యక్షులుగా అయితం చిన్ని, గుండుబోగుల ఏడుకొండలు, రేవు అచ్చియ్య, దూసనపూడి సత్యనారాయణ, దాసరి నాగరాజు, కందులపాటి బాలాజీ లను, ప్రధాన కార్యదర్శులుగా కొప్పాడి నాగరాజు, అల్లం మెహర్ బాబా, లక్కు బాబి, పోతాబత్తుల శ్రీనువాసు, అడ్డాల రాంబాబు లను, అధికార ప్రతినిధిగా బర్రె నాగరాజు, కార్యదర్శులుగా అంద్రాజు దుర్గా ప్రసాద్, ఆకుల శ్రీనివాసరావు, పోతాబత్తుల పెద్దిరాజు, రంగిశెట్టి శ్రీరాములు, కొల్లాటి వెంకటేశ్వర్లు, పిప్పళ్ళ రాంబాబు, దాసరి నాగలక్ష్మణ్ కుమార్, కొప్పినీడి రాధాకృష్ణ, ఆముదాలపల్లి రాంబాబు లను, పార్టీ సంయుక్త కార్యదర్శులుగా ఇంటి సత్యనారాయణ, అందే పద్మాజీరావు, రావూరి రాజా, పాలపర్తి నెమలిరాజు, సుందర రాంబాబు, కొప్పినీడి ఏసు, తిరుమాని శ్రీనుబాబు, దాసరి రాంబాబు, జొన్నల అర్జున్, నిప్పులేటి రాము లను నియమించినట్లు ముమ్మిడి నాయకర్ ప్రకటించారు. నూతనంగా నియమితులైన నూతన కార్యవర్గ సభ్యులు సమిష్టి కృషితో పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేయాలని బొమ్మిడి నాయకర్ సూచించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడిన నాయకర్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అభినందనలు తెలియజేశారు

## బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా జెండా ఆవిష్కరణ



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి :బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కోఆర్డినేటర్ కరుణాకర్ బహుజన గారి అదేశాలు మెరకు ఈరోజు ఆంధ్ర యూనివర్సిటీ మెయిన్ గేట్ బయట ప్రాంగణం లో బి.ఎస్.ఎఫ్.ఐ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఆంధ్ర యూనివర్సిటీ లో ఏ విద్యార్థికైనా సమస్య వస్తే మా ఒక స్టూడెంట్ ఫెడరేషన్ అండగా ఉంటాదని, ఏయూ ప్రాంగణంలో బి.ఎస్.ఎఫ్.ఐ జెండా ఆవిష్కరించడం ఒక చారిత్రాత్మకమని ఏ.యు లా-విద్యార్థి బి.ఎస్.ఎఫ్.ఐ మచ్చ మహేష్ బాబు అన్నారు. అలాగే ప్రతి ఒక్క విద్యార్థుల్లో బహుజన భావజాలం తీసుకొని వస్తామని, బహుజన మహనీయుల చరిత్ర ప్రతి ఒక్కరికి తెలిసేలా చేస్తామని బి.ఎస్.ఎఫ్.ఐ విశాఖపట్నం వైస్ ప్రెసిడెంట్ కటారి దుర్గ భవాని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమం లో బి.ఎస్.ఎఫ్.ఐ వైజాగ్ కోఆర్డినేటర్ సాయి వికాస్ మర్రి,బి.ఎస్.ఎఫ్.ఐ లా-స్టూడెంట్స్ సంజయ్, రాం చైతన్య,గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఓల్డ్ స్టూడెంట్స్ లోకేష్, గోపి,గౌస్, జై భీమ్ బహుజన యూత్ సభ్యులు త్రినాథ్,సురేష్, మనోజ్, సంతోషం,గాజువాక బి.ఎస్.పి కొరమటి అన్నవరం,సవరాల రమేష్, నొల్లు తాతారావు మొదలగువారు పాల్గొన్నారు

# రాష్ట్రంలో సంక్షేమ విప్లవం



**ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు**

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమ విప్లవం నడుస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. 30 వ డివిజన్ 249 వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగింది. విజయదుర్గా నగర్లోని రైల్వే వంతెన నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు పాదయాత్ర ప్రారంభించి.. 390 గడపలను సందర్శించారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు శాచ్యురేషన్ పద్ధతిలో అందజేస్తున్నట్లు మల్లాది విష్ణు తెలియజేశారు. ఏదైనా కారణాల వల్ల పథకాలు అందని అర్హులకు మరో అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. సంక్షేమ పథకాల ద్వారా మూడేళ్లలో పొందిన లబ్ధికి కృతజ్ఞతగా పలువురు మహిళలు థ్యాంక్యూ సీఎం సార్ అంటూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. తమ జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే తమ సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి ఎమ్మెల్యే మల్లాది విష్ణు గ్రీవెన్స్ స్వీకరించారు. తమ దృష్టికి వచ్చిన ప్రతిఒక్క సమస్యను నూటికి నూరు శాతం పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే కనెక్టింగ్ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జానారెడ్డి, డీఈ గురునాథం, నాయకులు డి.దుర్గారావు, సాసుపల్లి రామకృష్ణ, మార్తి చంద్రమౌళి, సామంతకూరి దుర్గారావు, ముత్యాలు, ప్రసాద్, మనోహర్, పవన్ రెడ్డి, పెద్దిరాజు, భోగాది మురళి, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెట్రోసిటీ తరహాలో అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం పట్టణాన్ని మెట్రోసిటీ తరహాలో అభివృద్ధి చేస్తున్నామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక 13వ వార్డులో రూ.40 లక్షలతో యర్రంశెట్టివారివీధి అనుసంధానంగా ఉన్న అడ్డవీధులు, ఏలూరి చల్లారావు ఇంటినుండి పసుపులేటి ఆదిలక్ష్మి ఇంటివరకు నిర్మించనున్న సిసి రోడ్లు, సీసీ డ్రైన్లకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతి వార్డులోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే పలు వార్డులలో సిసిరోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తిచేయడం జరిగిందని అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల కోరికమేరకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పట్టణంలో ప్రజలు అభివృద్ధి పరంగా వారి దృష్టిలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకొస్తే ఆ సమస్యలను కూడా పరిష్కరించి అభివృద్ధిలో భీమవరం పట్టణాన్ని ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా తీర్చి దిద్దుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. శివరామకృష్ణ, ఎంఈ త్రినాథ్, డిఈ రాజారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరు %ఎ%మాని ఏడుకొండలు, వార్డు ఇంచార్జ్ నల్లం రాంబాబు, ముద్దల కరుణ్ కుమార్, యర్రంశెట్టి కొండ, కట్రెడ్డి వెంకటేశ్వరరావు, ఏలూరు సాయి, నందమూరి ఆంజనేయులు, ఏ.ఎస్ రాజు, కందికట్ల ఎడ్వర్డ్, కోయ తాతాజీ, చింతలపాటి సుబ్రహ్మణ్యరాజు, ప్రేమ్ కుమార్, గంటా సుందర్ కుమార్ అనితరాణి, పసల గాంధీ, తానాల వెంకటేశ్వరరావు, నల్లం రత్నకుమారి, పాలపర్తి జోనా, గుంటి ప్రభు, జలాలుద్దీన్ బాబా, షేక్ అన్సారి, కైలా పాండురంగారావు, గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు, చికిలే చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు పట్ల అవగాహన



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి : పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు నార్త్ సబ్ డివిజన్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రమేష్, ఆనందపురం క్రైమ్ విభాగం సబ్ ఇన్స్పెక్టర్ ఎ.మన్మధరావు ఆధ్వర్యంలో ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు పట్ల ఆనందపురం మండలం గంభీరం గ్రామపంచాయతీలో ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యత, ఏటీఎం దొంగతనాలు, నగల దుకాణాలు చోరీ, దృష్టి మరిచి నేరాలు చేసే ముఠాలు, రాత్రివేళ తాళాలు బద్దలు కొట్టే, ఉదయం వేళలో నేరాలు, అత్యవసర సమయంలో 100 నెంబర్ యొక్క ప్రాముఖ్యత , మొదలగు అంశాల గురించి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, సమక్షంలో మీటింగ్ ఏర్పాటు చేశారు.

## తిరుపతి రాస్ స్వచ్ఛంద సంస్థ సమావేశం




రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఎన్జీవోలు సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, విశ్రాంతి కలెక్టర్ రవిబాబు, ఢిల్లీ రాజకీయ విశ్లేషకులు కే.రవి, ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో అధ్యక్షులు సువర్ణ కుమారి, కార్యదర్శి ప్రకాష్ తో పాటు ఆంధ్రప్రదేశ్ ఎన్జీవోలు ప్రతినిధులు 110 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్జీవోలు ఎదుర్కొంటున్న సమస్యలపై అందరూ ఐక్యతతో పోరాటానికి సిద్ధం కావాలని రాష్ట్రంలో ఎన్జీవోలు ఏమైనా సమస్యలు వస్తే అందరూ వెంటనే స్పందించాలని కోరారు ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ సహాయ సహకారాలు లేకపోయినా 40మంది అనాధ,పేద చిన్నారులను 10 మందివృద్ధుల ను చేరదీసి వారికి వసతి కల్పిస్తున్న పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం కొండ మోడు గ్రామం లో వీరమ్మ కాలనీలో ఆశ్రమం మరియు కరోనా సమయంలో సేవలు అందించిన దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఫౌండర్, చైర్మన్ గరికపాటి శంకర్రావు ను ఎన్జీవో ఆంధ్ర ప్రదేశ్ కమిటీ ఉత్తమ సేవకులుగా గుర్తించి అవార్డుని అందజేసి మెమొంటోను అందజేశారు.

## డా.వైయస్సార్ పొలంబడి కార్యక్రమంలో శనగపచ్చ పురుగు నివారణకు చర్యలు



నందిగామ సెప్టెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి:మండ లపరిధిలో కేతవీరునిపాడు గ్రామంలో మంగళవారం డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమాన్ని గ్రామ వ్య వసాయ సహయకులు షేక్ మస్తాన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోప్రత్తి పంటను పరిశీలిం చి న తరువాత వాతావరణ పరిస్థితిని బట్టి మస్తాన్ రై తులకుశనగపచ్చ పిల్ల పురుగులు మొదట ఆకులపై సన్నని రంధ్రాలు చేసి పత్ర హరితాన్ని తింటాయని ఇ వి ఒకటి రెండు రోజుల్లో గూడలలోకి, పువ్వులలోకిచొ చ్చుకుపోయి లోపల భాగాన్ని తింటూ ఉంటాయ న్నా రు. ఈ పురుగు ఆశించిన గూడలు విచ్చుకొని రాలి పోతాయి. పిల్ల పురుగులు కొద్దిగా ఎదిగిన తరువాత కాయలను ఆశిస్తాయి ఈ పురుగులు తలభాగాన్ని కా యల్లోనికి చొచ్చుకుపోయి కాయను తొలుస్తూ మిగి లిన శరీరాన్ని కాయ బయట ఉంచటం ఈ పురుగు ప్ర త్యేక లక్షణం. లార్వాలు పూసల మాదిరి శరీరాన్ని క లిగి ఉంటాయనితెలిపారు. ఈ లార్వాలు రకరకాల రంగులతో నిలువుగా ఉండే లేత కాషాయ రంగు చా రలు కలిగి ఉంటాయి. ఈపురుగుల నియంత్రణకు స మగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలన్నారు ఆర్థిక నష్టపరిమితి స్థాయి దాటుతుంది అనుకునేవారు వేప గింజల కషాయం 5(ఐదు) శాతం లేదా వేప నూనె ఐ దు మి.లీ. లేదా థయోడికార్బ్ 75 డబ్ల్యూ.పి. (1.5 గ్రా.) లేదా ప్రొఫినోఫాస్ 50 ఈ.సి. ( 2 మి.లీ.) లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ మస్తాన్ తెలిపినారు ఇలా చేయ డం వలన శనగ పచ్చ పురుగు నివారణ చేయవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమానికి గ్రామంలోని పత్తి పంట వేసిన పొలంబడి సంబంధించిన రైతులు హాజ రైనారు.

## మునిసిపల్ డిఈ గా రమేష్ బాబు



నరసాపురం, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం మున్సిపల్ డిఈ గా బి. రమేష్ బాబు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. రమేష్ బాబు తాడేపల్లిగూడెంలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, కౌన్సిలర్ బర్రె జయరాజులు అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి చెందాలంటే పర్యాటకం ప్రధాన భూమిక: జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా





మచిలీపట్నం కలక్టరేట్: సెప్టెంబర్ 27 ప్రజాపాలన : మన జిల్లా ప్రధానంగా నది పరివాహక ప్రాంత మని, నీటి నిల్వలు ఉన్నచోటనే నాగరికతలు వెల్లివిరుస్తాయని, ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే పర్యాటకం ప్రధాన భూమిక పోషిస్తుందని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని కృష్ణాజిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యాటకంపై పునరాలోచన మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో మంగళవారం చేపట్టిన 'సాగరతీర స్వచ్ఛత – బీచ్ క్లీనింగ్' కార్యక్రమం విజయవంతమైంది. సముద్రతీరం వద్ద ఏర్పాటు చేసిన వేదిక పైనుంచి కలెక్టర్ పి.రంజిత్ బాషా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం 8 నుంచి 10 గంటల మధ్య కొనసాగిన కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాలతో పాటు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, పౌరులు, మచిలీపట్నం నగర పాలక సంస్థ ఉద్యోగులు దాదాపు 500 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ, ఇచ్చిన పిలుపు మేరకు విచ్చేసిన వందలాది మంది ఔత్సాహికులకు ధన్యవాదాలన్నారు. తీరాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణాన్ని కాపాడేందుకు మంగినపూడి బీచ్ వద్ద ఇటువంటి సముద్ర తీర స్వచ్ఛత కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. మంగినపూడి బీచ్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకొని, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో పర్యాటకం అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల జిల్లా పర్యటనలో తనకు సూచించినట్లు చెప్పారు. జిల్లా పంచాయతీ అధికారి, మచిలీపట్నం నగర పాలక సంస్థ కమీషనర్ సంయుక్త ఆధ్వర్యంలో ఒక జట్టుగా ఏర్పడి మంగినపూడి బీచ్ లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. పలు చోట్ల పెద్ద చెత్త కుండీలు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటుచేసి, ప్రతి నిత్యం చెత్తను ఆ ప్రదేశం నుంచి తరలించాలని సూచించారు. మంగినపూడి బీచ్ కు వచ్చే పర్యాటకులను తాగునీటి సదుపాయం, దుస్తులు మార్చుకొనే గదులు, తదితర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. మంగినపూడి సముద్రతీరం వద్ద స్వచ్ఛత కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల ప్రసంగిస్తూ, వారంతపు సెలవులలో పలువురు పర్యాటకులు మంగినపూడి బీచ్ ను సందర్శిస్తున్నారని, తెలంగాణా రాష్ట్రం నుంచి సైతం పలువురు ఇక్కడకు రావడం జరుగుతుందన్నారు. బీచ్ ను అందంగా తీర్చిదిద్దుకొంటే, యావత్ కృష్ణాజిల్లాలోనే మంగినపూడి బీచ్ పెద్ద పర్యాటక ప్రదేశంగా మారుతుందనడంలో అతియోశక్తి లేదన్నారు. మన బీచ్ లో పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఇక్కడ పేరుకుపోయాయని, సముద్రతీర స్వచ్ఛత నిరంతర కార్యక్రమమని, ఇదే ఉత్సాహంతో అందరూ పూనుకొంటే ఆరు నెలల్లో మంచి ఫలితాలు సాధిస్తామని జె సి చెప్పారు. సభ ముగిసిన తర్వాత మంగినపూడి బీచ్ నుంచి లైట్‌హౌస్, మెరైన్ పోలీస్ స్టేషన్, శివలింగ స్థావం ప్రదేశం కలియతిరిగి చెత్త, చెదారం, మద్యం బాటిళ్లు, క్యారీ బ్యాగులు, ఐస్ క్రీమ్ రేపర్లు, సముద్ర కెరటాల నుంచి ఇక్కడకు కొట్టుకొచ్చిన తూడు, గుర్రపుడెక్క, ఎండిపోయిన గడ్డి, ప్లాస్టిక్ వ్యర్థాలను మచిలీపట్నం నగరపాలక సంస్థ మునిసిపల్ పారిశుధ్య కార్మికులు, మచిలీపట్నం ఎస్విహెచ్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ కో-ఆర్డినేటర్ నబీ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థినీ విద్యార్థులు, మచిలీపట్నం మెరైన్ ఎస్ ఐ సి. జగదీశ్ చంద్రబోస్, ఏ ఎస్ ఐ పి. మురళీకృష్ణ ఆధ్వర్యంలో పలువురు పోలీసులు సేకరించి తీరాన్ని శుభ్రపరిచారు. పలువురు జిల్లా అధికారులు సైతం పరిశుభ్రత కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ, పర్యాటక శాఖ ఇంచార్జ్ అధికారి ముదిగొండ ఫణి ధూర్జటి, జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, డి ఎస్ పి మాసూమ్ బాషా, వివిధ శాఖల జిల్లా అధికారులు పలు విద్యా సంస్థల విద్యార్థులు, వాకర్స్ క్లబ్ సభ్యులు, ప్రజలు, పాల్గొన్నారు.

## లక్ష మొక్కల నర్సరీ నిర్వహణ తీర్పు ప్రశంసనీయం



వేటపాలెం, సెప్టెంబర్ 27, ప్రజాపాలన : జీవ వైవిధ్యంలో మడ చెట్లు ప్రధానమైన వని, వాటిని క్షీర జనారణ్యాలు అని కూడా పిలుస్తారని, మడ చెట్లను పర్యవేక్షించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రీ ఫౌండేషన్ చైన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ సుప్రజా ధరణి అన్నారు. చీరాల నియో జకవర్గ పరిధిలోని, వేటపాలెం మండలం లక్ష్మీపురం లో, ప్రొటెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో, గుంటూరు జీవవైవిద్య మండలి సౌజన్యంతో, నిర్వహి స్తున్న లక్ష మొక్కల ఐకాప్ నర్సరీని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీని నిర్వహణ తీరు ప్రశంసనీయమని, సంస్థ కార్యదర్శి చంద్రా రెడ్డిని అభినందించారు. తీర ప్రాంత ప్రజలకు మడచెట్ల సంరక్షణ పై అవగాహన కల్పించి, సముద్ర ఉనికికి మడ చెట్ల అవసరం ఎంత ఉందో వివరించారు. అనంతరం ఒంగోలు, నాగులప్పలపాడు, చిన్నగంజాం మండలాల పరిధిలోని,సముద్ర తీర ప్రాంతంలో కల మడ అడవులను సందర్శించారు. కార్యక్రమంలో ట్రీ ఫౌండేషన్ చైన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ సుప్రజా ధరణితో పాటు, స్టేట్ కోఆర్డినేటర్ సందీప్, జిల్లా సమన్వయకర్త కామయ్య, ప్రొటెక్ట్ సంస్థ జిల్లా కోశాధికారి ఎస్ వి రమణారెడ్డి,ప్రొటెక్ట్ సంస్థ సెక్రటరీ శవనం చంద్రారెడ్డి, సంస్థ కోఆర్డినేటర్ ఎం.శ్రీరామమూర్తి, ట్రీ ఫౌండేషన్ ప్రతినిధి కెనీ,కుంకుడు చెట్ల పాలెం, రామచంద్రాపురం, పొట్టి సుబ్బయ్యపాలెం, రామాపురం సముద్ర తాబేళ్ల సంరక్షకులు పాల్గొన్నారు.

## మడుపల్లి గ్రామ సచివాలయంలో కనుల పండుగగా పౌష్టికాహార మాసోత్సవం



అయినవిల్లి:సెప్టెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం శిశు సంక్షేమశాఖ( అంగన్వాడీ ప్రాజెక్ట్) సెక్టార్ 112 కేంద్ర అయినవిల్లి మండల పరిధిలోని మడిపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రపౌష్టికాహార మాసోత్సవం వేడుకలు ఈ రోజు మంగళవారం 12 గంటల సమయంలో సచివాలయం నందు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నిమ్మకాయల వెంకట లక్ష్మి,ఎం పి టి సి పంపాని వాణి, వైస్ ప్రెసిడెంట్ పినీపే సుదర్శన రాజు (బుజ్జి) ,మాజీ సొసైటీ ప్రెసిడెంట్ నిమ్మకాయ సత్యనారాయణ గార్లు మాట్లాడుతూ ..అంగన్వాడి సెంటర్ లో రోజు ఇచ్చే అనుబంధ పోషకాహారం తో పాటు పండ్లు, ఆకుకూరలు, మరియు పోషకాహార లభించే పదార్థాలను తీసుకోవాలని అక్కడకు వచ్చిన బాలింతలను, గర్భిణీ స్త్రీలను ఉద్దేశించి మాట్లాడారు. మరియు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్ నుంచి గవర్నమెంట్ స్కూల్లో ఈ రోజున చదువుతున్న విద్యార్థులు ఇంగ్లీష్ లోమాట్లాడుతున్న విని చూసి ఆనందించిన ముఖ్యమంత్రి ఇప్పుడు చంటిపిల్లలకు అంగన్వాడి స్కూల్ లో కూడా తెలుగు ఇంగ్లీష్ నేర్పే విధంగా అంగన్వాడీ కేంద్రాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోషకాహార మాసోత్సవం సభ ఏర్పాటు చేయడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యతో పాటు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్నట్లు వెల్లడించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ వార్డ్ మెంబర్స్, ప్రజా ప్రతినిధులు ,సచివాలయం సిబ్బంది , ఏ ఎన్ ఎం , అంగన్వాడీ వర్కర్స్, ఆశా వర్కర్స్, మరియు బాలింతలు గర్భిణి స్త్రీలు గ్రామ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## అయ్యన్నపాలెం భూములు దోచుకుంటుంది బోల్లా అనుచరులు: పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు



వినుకొండ సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి):స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడేళ్లు అధికారంలో ఉండి ఆంజనేయులు భూములు ఆక్రమించాడు అనడానికి ఎమ్మెల్యేకి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 175 మంది ఎమ్మెల్యేలు అత్యంత అవినీతిపరుడైన ఎమ్మెల్యే ఎవరంటే బొల్లా బ్రహ్మనాయుడే నని ని స్పష్టం చేస్తాడు. 2011 కాంగ్రెస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొంతమంది పేదలకు, మరి కొంతమంది అనరులకు జాబితా తయారుచేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడితో సంతకాలు చేయించిందన్నారు. తనకు నియోజకవర్గంలో ఎక్కడైనా ప్రభుత్వ భూమి సెంటు ఉన్నట్లు ఎమ్మెల్యే నిరూపించగలడా అని ప్రశ్నించారు. బొల్లాపల్లి ఎమ్మార్వో ని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే 8000 పాస్ పుస్తకాలు అక్రమంగా ఇప్పించి వందల కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు. బియ్యం, మద్యం, గుట్కా, ఇసుక మాఫియా అక్రమార్జన్లు పొందుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి అమ్మిన ఘనుడు ఎమ్మెల్యే అని, 5000 మంది పేదలకు 7 కిలోమీటర్ల దూరంలో కొండల్లో సెంటు స్థలమిచ్చి అమాయకులను మోసం చేసిన ఘనుడు బోల్లా విమర్శించారు. నాడు కాంగ్రెస్లో ఉండి అక్రమంగా భూములు కాజేసిన వారే నేడు వైసీపీలో ఉన్నారని ఎమ్మెల్యే వారితో కలిసి బోధందా చేస్తున్నాడని విమర్శించారు. బ్రాహ్మణపల్లి, వెంకుపాలెం, తెల్లపాడు తదితర ప్రాంతాల్లో బొల్లా బ్రహ్మనాయుడు కొనుగోలు చేసిన భూముల్లో అసైన్డ్ భూములు ఉన్నాయని, ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిలో మొదటిగా బొల్లాపై కేసు నమోదు చేయాలన్నారు. నరసరావుపేటలో ఏబీఎన్ ఆస్తులు అప్పనంగా కా చేసిన ఘనత కూడా ఈ ఎమ్మెల్యే కే దక్కుతుందన్నారు. వేలుముడి బోల్లా వాస్తవాలు తెలుసుకొని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు,జరపాలా గోవిందు నాయక్,దాసరి కోటేశ్వరరావు,పెసల వెంకట నారాయణ పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల వెలుగు కార్యాలయంలో 25 లక్షల అవినీతిపై మరో మలుపు




కడప జిల్లా పోరుమామిళ్ల మండల వెలుగు కార్యాలయంలో ఇటీవల 25 లక్షల నిధులు దుర్వినియోగంపై నడుస్తున్న స్కామ్ లో మరో కొత్త మలుపు వెలుగులోకి రావడం తో నిధుల స్వాహాలో అకౌంటెంట్ భారీగా నిధులు దుర్వినియోగం చేశాడని వార్తలు వచ్చిన విషయం విధితమే. మండల కేంద్రమైన పోరుమామిళ్ల వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న అకౌంటెంట్ కుటుంబ సభ్యులు మంగళవారం మీడియా ముందుకు వచ్చి అకౌంటెంట్ బుడిగే గుర్రప్ప తన భార్య కలసి విలేకరులతో మాట్లాడుతూ మండల సమాఖ్య అకౌంటెంట్గా ఉన్న గుర్రప్ప అను నేను 25 లక్షల రూపాయలు స్వాహా చేశానని నాపై నేరమోపడం బాధాకరమని బ్రతుకుతెరువు కోసం అకౌంటెంట్గా పని చేస్తూ తక్కువ జీతంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న నాపై ఇలాంటి నేరాలు మోపడం బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నేను అకౌంటెంట్ గా పనిచేస్తూ పై అధికారుల ఆదేశాల మేరకు పనిచేసేవాడిని మా ఏపిఎం వెంకటసుబ్బారెడ్డి చెప్పినట్లు చేసేవాడిని కానీ నేను స్వతంత్రంగా నిధులు స్వాహ చేయటానికి నా పై అధికారు లైన ఏపిఎం, సీసీలు, ,సిఏలు ఆనిమేటర్లు కలసి శ్రీనిధి కి సంబంధించిన డబ్బులు తిని ఏ.పీఎం సుబ్బారెడీ నన్ను ఇరికించి ప్రభుత్వ నిధులు స్వాహ్ చేశానని నాపైన నిందలు వేశారనిడబ్బులకు నాకు ఎలాంటి సంబంధం లేదని ప్రతి పైసా జమలు ఖర్చులు అన్నీ కూడా ఏపిఎం వెంకటసుబ్బారెడ్డి చెప్పినట్లే రాస్తాను తప్ప. నేను ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని మీడియా ముందు వాపోయారు ఇటీవల వెలుగు సీసీలు పిచ్చయ్య స్వామి దాసు , నారాయణ, పీటర్, సునీల్ కుమార్,రవి, సీతారాం రెడ్డి, కలసి నాపై కుట్ర చేశారని. నాపై నిందలు వేసి నిధులు స్వాహ్ చేసి మమ్ములను బలి చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మా ఏపిఎం నన్ను బెదిరించి ఐదు లక్షల రూపాయలు కట్టాలని డిమాండ్ చేశారు. నీవు కట్టకుంటే నీ ఉద్యోగం తీసేస్తానని చెప్పి బెదిరించారు. మా బంధువుల వద్ద అప్పు తెచ్చి రెండు లక్షల రూపాయలు ఏపీ.ఎంకు ఇచ్చినాము గత ఆరు నెలల నుండి నా భర్త డ్యూటీ లో లేడని ఇటీవల ఏపీఎం వెలుగు సిబ్బంది టార్చర్ ని తట్టుకోలేక నా భర్త ఆఫీసుకు వెళ్తున్నాను అని చెప్పి గిద్దలూరు రైల్వేస్టేషన్లో నేను ఆత్మహత్య చేసుకుంటున్నానని రైల్వే ట్రాక్ వద్ద ఉన్నారని ఇంటికి సమాచారం అందించారు అక్కడ ఉన్న మా బంధువులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆయన ప్రాణాలు కాపాడి మా స్వగృహానికి తీసుకువచ్చారు. ఆయనపై ఈ విధమైనటువంటి ఆరోపణలు వస్తా ఉంటే మా కుటుంబం అవమానపాలై ప్రజలు ఎగత ఎగతాళి చేస్తుంటే మా పిల్లలను పాఠశాలకు పంపించకుండా ఇంటిలోనే పెట్టుకొని నాన అవస్థలు పడుతున్నామన్నారు.. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వం నిధులను దుర్వినియోగం చేసిన ఏపీఎం వెంకటసుబ్బారెడ్డి పై చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు..లేని పక్షంలో మాకుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటామన్నారు.

## రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఎంబిసి కమిటీ సభ్యునిగా ఎన్నికైన ఎడ్లపల్లి తుక్కియ్యకు ఘన సన్మానం



అయినవిల్లి: సెప్టెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి.: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం ముక్కామల గ్రామానికి చెందిన ఎడ్లపల్లి తుక్కియ్య ,రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఎం బి సి కమిటీ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర ఎంబీసీ కమిటీ కన్వీనర్ అయినవిల్లి మండల నేత పెంద్రరమేష్ ను మరియు ఎడ్లపల్లి తుక్కియ్య ఇరువురి లను ఘనంగా సత్కరించిన ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ . ముక్కామల గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి సుధాకర్ గారు అయినవిల్లి మండలం ఎస్సీ సెల్ సెక్రెటరీ జంగా ప్రసాద్ , చిక్కం పల్లంరాజు రాజు, కాగిత వీర వెంకట సత్యనారాయణ , మరియు ఎంబిసి నాయకులు మాజీ ఎంపీటీసీ ధనకొండ శ్రీను, బొడ్డు జకరయ్య, బొడ్డు శ్రీను, ఎడ్లపల్లి నరేష్, ధనకొండ దాసు, బొత్తుల పేరయ్య , బొడ్డు రాజు, బొడ్డు మరిడియ్య, మీసాల శ్రీను ,బత్తుల యేసు, బత్తుల లక్ష్మణ్ ,ఎడ్లపల్లి రాముడు ,ధనకొండ చిన్న, గంగిరెడ్డుల కుల సంఘ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రముఖ సాహితీవేత్త బి.వి.వి సత్యనారాయణకు తెలుగుతేజం జాతీయ కీర్తి పురస్కారం




అమలాపురం( ప్రజాపాలన) :అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ మరియు కోనసీమ రచయితల సంఘం అధ్యక్షులు ,ప్రముఖ సాహితీవేత్త బి వి వి సత్యనారాయణ కు ఫిలంతోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ రాజమహేంద్రవరంలో ఏర్పాటుచేసిన రాజరాజ నరేంద్రుని పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాలలో భాగముగా తెలుగుతేజం జాతీయ కీర్తి పురస్కారంఅందజేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్ మాట్లాడుతూ సాహిత్యము , సామాజిక సేవా రంగాల్లో బి.వి.వి సత్యనారాయణ మూడు దశాబ్దాలుగా విశిష్టమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. తానా అంతర్జాతీయ సమన్వయకర్త చిగురు మళ్ళ శ్రీనివాస్ , ఫిలంతోసిక్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి రాజయోన,ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ చైర్పర్సన్ శ్రీమతిపిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ దృశ్య కళల అకాడమీ చైర్ పర్సన్ శ్రీమతికుడిపూడి సత్య శైలజ వంటి ప్రముఖుల చేతుల మీదుగా బి.వి.వి జాతీయ కీర్తి పురస్కారాన్ని అనుకున్నారు. పురస్కారం అందుకున్న కవిబి. వి.వి నికోనసీమ రచయిత సంఘం గౌరవ అధ్యక్షులు అమలాపురం మున్సిపల్ వైస్ చైర్మను రుద్రరాజు వెంకటరాజునాని రాజు, ఉపాధ్యక్షులు అద్దంకి అమరేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నల్లానరసింహా మూర్తి , డా. వై టి బి వెంకటేష్ , పోలిసెట్టి అనంతలక్ష్మీదేవి, యెండూరి సీతామహాలక్ష్మి , కుంపట్ల సుభాషిణి, కడలి సత్యనారాయణ తదితరులు అభినందించారు.

## రొడ్డ భవానికి న్యాయం జరిగేదెప్పుడు..?

### పోలీసుల వేధింపులు ఆపాలని కుటుంబ సభ్యుల డిమాండ్



అమలాపురం( ప్రజాపాలన): వైసిపి ఎంపీపీ భర్త వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న చల్లపల్లి పంచాయతీ సెక్రెటరీ భవాని మృతికి కారకుడైన దంగేటి రాంబాబు ను పోలీసులు ఇప్పటివరకు విచారణ చేయకుండా నిందితుడు కు కొమ్ము కాస్తూ భవాని భర్త భారతి వెంకటేశ్వరరావు ను డి.ఎస్.పి మాధవ రెడ్డి విచారణ పేరుతో రమ్మంటున్నారని,సంతకాలు పెట్టాలని ఒత్తిడి తెస్తున్నాడు నిందితుడిని పోలీస్ స్టేషన్ కు పిలవకుండా బాధితుల్ని పోలీస్ స్టేషన్ కు రమ్మని మానసికంగా ఇబ్బంది పెడుతున్నార కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 26రోజులుగా దీక్ష చేస్తున్న కలెక్టర్ గాని ఎస్పీ కానీ కనీసం మా ఆవేదన పట్టించుకోవడంలేదని ప్రభుత్వం మమ్మల్ని కనీసం మనుషులుగా కూడా చూడటం లేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు భవాని న్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష 26వ రోజు చేరుకుంది దీక్షకు మద్దతు తెలియజేసిన వి సి కె పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ ఎరుకుల సంక్షేమ సంఘం మాను పాటి గోవింద్, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, నాగవరపు అన్నవరం, నక్కా తులసి అంబేద్కర్ , దళిత సేన డేవిడ్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు

## టాటా మెటార్స్ నుండి యోధా 2.0 , ఇంట్రా 20 బై - ఫ్యూయల్ ఇంట్రా వి50 విడుదల




తిరుపతి,ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్27: టాటా మోటార్స్ , భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ , నేడు యోధా 2.0 , ఇంట్రా 20 బై - ఫ్యూయల్ మరియు ఇంట్రా వి50 ఆవిష్కరణలతో భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పికప్ విభాగంలో కొత్త బెంచ్ మార్క్ ను సెట్ చేసింది. కొత్త యోధా 2.0 , ఇంట్రా వి20 బై - ఫ్యూయల్ మరియు ఇంట్రా వి50 లు వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యవసాయం , పార్సిల్ మరియు పాడి పరిశ్రమల యొక్క విభిన్న చలనశీలత అవసరాలను అలాగే ఎఫ్ఎంసిజి , ఇ - కామర్స్ మరియు లాజిస్టిక్స్ రంగాల యొక్క విస్తరిస్తున్న డెలివరీ అవసరాలకు అనువైనవి . కొత్త శ్రేణి పికప్లను విడుదల చేస్తూ , మిస్టర్ గిరీష్ వాఘ్ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ , టాటా మోటార్స్ , ఇలా అన్నారు , " మా చిన్న వాణిజ్య వాహనాలు మిలియన్ల మంది వినియోగదారులకు జీవనోపాధిని మరియు విజయాన్ని అందించడంలో ప్రసిద్ధి చెందాయి . వ్యాపార వృద్ధి మరియు మెరుగైన జీవితం కోసం వారి ఆశయం ధైర్యంగా మారినందున , వారి అభివృద్ధి చెందుతున్న ఆకాంక్షలను పరిష్కరించడానికి ప్రత్యేకంగా సహ - అభివృద్ధి చేయబడినందున వారు మా కొత్త శ్రేణి పికప్లలో ఆదర్శవంతమైన సరిపోలికను కనుగొంటారని తెలిపారు.

## అసిస్ట్ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



వినుకొండ సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి):28 న బొల్లాపల్లి మండలంలోని బొల్లాపల్లి గ్రామం నందు అసిస్ట్ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ వారి ఆధ్వర్యంలో బొల్లాపల్లి అసిస్ట్ ఆఫీస్ నందు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వినుకొండ నియోజకవర్గ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళా నందు టాటా ఎలక్ట్రానిక్స్, స్కిల్ సోనిక్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ మరియు యస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల వారు పాల్గొంటున్నారని టెన్త్, ఇంటర్, డిగ్రీ, చేసిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను తీసుకొని వారికి తగినట్టుగా కంపెనీలను ఎంచుకొని ఇంటర్వ్యూలకు హాజరు కావలసినదిగా కోరారు. ఈ జాబ్ మేళా ద్వారా ఎంపికైన వారికి నెలకు రూ.11 వేల నుంచి రూ.17 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. కావున, నియోజకవర్గంలో వారందరూ ఈ జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. జాబ్ మేళాను నిర్వహిస్తున్న సంస్థల వారిని వినుకొండ నియోజకవర్గ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అభినందించారు.

## ఇటీవలే ' జీ తెలుగు ' లో ప్రారంభమైన ' పడమటి సంధ్యారాగం ' సీరియల్ కి అశేష స్పందన

గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబరు 27, గతకొంతకాలంగా ' జీ తెలుగు ' సరికొత్త షోస్ మరియు సీరియల్స్ తో సందడి చేస్తున్న విషయం తెలిసిందే . ఇందులోభాగంగా , సెప్టెంబర్ 19 న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడిన ' పడమటి సంధ్యారాగం ' సీరియల్ , కేవలం వారంరోజుల్లోనే అశేష ప్రేక్షకాభిమానాన్ని చూరగొంది . సూపర్స్టార్ మహేష్ బాబు తన కూతురు సీతారతో కలిసి ప్రోమోలో కనిపించడంతో సీరియల్ పై అంచనాలు అమాంతం పెరగగా , చక్కని కుటుంబ కథాంశంతో మరియు కట్టిపడేసే స్క్రీన్ ప్లే తో అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సీరియల్ దూసుకెళ్తుంది .ఈ సందర్భంగా నటుడు సాయి కిరణ్ మాట్లాడుతూ ... " పడమటి సంధ్యారాగం ' ప్రేక్షకులను తప్పకుండా మెప్పిస్తుందని ముందే ఊహించాము . కానీ , ఇప్పుడు అంతకుమించి వస్తున్న ఆదరణ చూసి చాలా ఆనందంగా ఉంది . ప్రేక్షకులు ఈ సీరియల్ లో నా పాత్ర ( రఘురాం ) వైవిధ్యభరితంగా ఉందని , నేను ఇంతకముందు పోషించిన పాత్రలకన్నా కాస్త భిన్నంగా ఉందని అభిప్రాయపడడం గర్వంగా ఉంది .కావున , ప్రేక్షకులు ప్రతి సోమవారం నుండి శనివారం వరకు రాత్రి 8 గంటలకు ఈ సీరియల్ని తప్పకుండా వీక్షించి ఇదేవిధంగా ఆదరిస్తారని అని చెప్పారు .

## గోకవరం దుర్గమ్మను దర్శించుకున్న కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్



గోకవరం సెప్టెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: శ్రీ వీరభద్రుని గద్దె లో దసరా నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా అమ్మవారిని కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు కుమారు శర్మ మరియు కిట్టు శర్మలు సిఐ కి వేద ఆశీర్వచనం అందించారు.అనంతరం కమిటీ సభ్యులు సర్కిల్ ఇన్స్పెక్టర్ కు పూలమాలలు వేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు.ధనలక్ష్మి సంగీత టీచర్ శిష్య బృందం ఏర్పాటు చేసిన సంగీత కార్యక్రమంలో చిన్నారులకు రాజా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ పి సూర్యప్రకాశరావు సహకారంతో ఏర్పాటు చేసిన బహుమతులను సి ఐ ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ చిన్నారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మరో పేరు రెబల్ స్టార్ కృష్ణంరాజు

### సోదరుని కన్నా ఎక్కువగా ఆయన చేసిన సహాయం జీవితాంతం మరువలేము

### తొలిసారిగా సినిమాల్లో ఫైట్ మాస్టర్ రాజుకు అవకాశం ఇచ్చింది ఆయనే

### ఉపాధి కల్పించి ఆదుకున్న ఆయన రుణం తీర్చుకోలేం



వేటపాలెం, సెప్టెంబర్ 27,ప్రజాపాలన: మానవత్వానికి మరో రూపం రెబల్ స్టార్ కృష్ణంరాజు అని, తన భర్త ఫైట్ మాస్టర్ రాజుకు తొలిసారి సినిమాల్లో అవకాశం ఇచ్చి ఉపాధి కల్పించి, సోదరుని కన్నా ఎక్కువగా తమను ఆదరించిన మహనీయుడు కృష్ణంరాజు అని, స్వర్గీయ ఫైట్ మాస్టర్ రాజు సతీమణి రామిశెట్టి అనంతలక్ష్మి అన్నారు. చీరాల నియోజకవర్గ పరిధిలోని వేటపాలెం మండలం దేశాయి పేటలోని, ఫైట్ మాస్టర్ రాజు స్వగృహ ఆవరణలో, మాజీ కేంద్రమంత్రి ప్రముఖ సినీ హీరో రెబల్ స్టార్ కృష్ణంరాజు సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు .తొలుత కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్ రాజు సతీమణి అనంత లక్ష్మి మాట్లాడుతూ, సొంత సోదరుని కన్నా ఎక్కువగా, తమను ఆదరించిన మహనీయుడు రెబెల్ స్టార్ కృష్ణంరాజు అని, సినీ పరిశ్రమ ఓ ఆణిముత్యాన్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అవకాశాలు లేక అవస్థలో పడుతున్న తన భర్త ఫైట్ మాస్టర్ రాజుకు తొలిసారి సిని మాల్లో అవకాశం ఇచ్చి,ఉపాధి కల్పించిన ఉత్తమ మహోన్నత గుణం కృష్ణంరాజుకే సొంతమన్నారు. సినీ పరిశ్రమలో కార్మికులందరినీ కూడా, కుటుంబ సభ్యులుగా చూసే మనస్తత్వం ఉన్న సినీ ప్రముఖులలో, కృష్ణంరాజు ఒకరని జీవితాంతం ఆయన మేలు మర్చిపోలేని రుణం తీర్చు కోలేమని పేర్కొన్నారు. పలువురు వక్తులు మాట్లాడుతూ, సినీ పరిశ్రమలో పలు ఆణిముత్యాలు లాంటి సినిమాలు అందజేసి, ఎన్నో సందేశాత్మక సినిమాలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన మహానటుడు కృష్ణంరాజు అని పేర్కొన్నారు. ఆయన చేసిన సినిమాలు, ఆయన మానవతా దృక్పథాన్ని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఏసిపి కట్టా రాజ్ వినయ్ కుమార్, బండ్ల బాపయ్య సంస్థల రిటైర్డ్ ఉపాధ్యాయులు బట్టా మోహనరావు, స్థానిక పలువురు ప్రముఖులు, కృష్ణంరాజు అభిమానులు పాల్గొన్నారు.

## అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన చందాన రాష్ట్ర ప్రభుత్వ వైఖరి : బిజెపి బాపట్ల జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకట రమణారావు



చీరాల, సెప్టెంబర్ 27, ప్రజాపాలన : అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన చందాన రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఉందని, కేంద్ర ప్రభుత్వం అందజే స్తున్న సంక్షేమ పథకాలను, నిధులను, స్టిక్కర్ మార్చుకుని, రాష్ట్ర ప్రభుత్వం తమవిగా ప్రచారం చేసుకోవడం, అత్యంత దారుణమని భారతీయ జనతాపార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకటరమణారావు అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకట రమణారావు పర్యవేక్షణ లో, చీరాల నియోజకవర్గ పరిధిలో ఆరో రోజు వేటపాలెం మండలంలో,చేపట్టిన బిజెపి ప్రజాపోరు యాత్రకు, ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. ఈనెల 18 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు చేపట్టిన ప్రజాపోరు యాత్రలో భాగంగా, ఆరో రోజు వేటపాలెం మండలంలోని పాత పందిళ్ళపల్లి, కొత్త పందిళ్ళపల్లి, రామన్నపేట, వేటపాలెం గ్రామాలలో విస్తృతంగా బిజెపి ప్రజా పోరు యాత్ర నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్షులు రమణారావు మాట్లాడుతూ, ప్రజలకు వాస్తవాలు తెలియచేయటమే ముఖ్య ఉద్దేశమని, రాష్ట్రంలో కనీసం అభివృద్ధి కనబడటం లేదని, అధ్వానంగా అరాచక పాలన కొనసాగిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని విమర్శించారు. చీరాల మండలంలో దేవాంగ పురి, రామకృష్ణాపురం, పిట్టువారిపాలెం, తోటవారిపాలెం, ఈపూరు పాలెం, దేవి నూతల, కావూరి వారిపాలెం, గవినివారిపాలెం, బుర్ల వారి పాలెం తదితర గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించిన యాత్రకు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై మద్దతు పలికారు. కార్యక్రమంలో, బిజెపి సీని యర్ నాయకులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్, అరవపల్లి కుమార్, మేడికొండ భరణి రావు, పింజల భరణి రావు, పల్లప్రోలు రామబ్రహ్మం పల్లప్రోలు శ్రీనివాసరావు, కోలా విజయకుమార్,నాసిక మణికుమార్, కాకర్ల వెంకటేశ్వర్లు, శంకర శెట్టి. నాగేశ్వరరావు, శవనం. రామస్వామి రెడ్డి, గౌరాబత్తుని. జయశంకర్, బక్కా. మనోహర్ రెడ్డి, బిట్రా.శ్రీనివాసరావు, బిట్రా ప్రభాకర్ రావు,బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును ఖండించిన బీజేపీ నాయకులు



అమలాపురం (ప్రజాపాలన):రాష్ట్రంలో బిజెపి తలపెట్టిన ప్రజాపోరు స్టేట్ కార్నర్ మీటింగ్స్ లో భాగంగా మంగళవారంఅమలాపురం కార్యాలయం నుండి ప్రారంభమైన స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు ప్రారంభించారు. సీనియర్ నాయకులు ఆర్ వి నాయుడు ప్రధమ ఉపన్యాసకులుగా వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై ఆయన మండిపడ్డారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన ప్రజల గమనిస్తున్నారని, ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలు అన్నీ కూడా బిజెపి ప్రభుత్వం రూపొందించేవేనని వాటికి స్టిక్కర్లు మార్చి పేర్లు మార్చి కోతలు విధించి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని వీటి నన్నిటిని ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో వైసీపీకి బుద్ధి చెప్తారని అన్నారు. తదనంతరం ప్రజా పోరు యాత్ర ఎస్ కే బి ఆర్ కాలేజ్ మీదుగా అల్లవరం చేరుకుని అక్కడ బహిరంగ సభలు నిర్వహిస్తుందని స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ అసెంబ్లీ ఇన్చార్జ్ బి. ఎస్ మూర్తి , సహా ఇంచార్జ్ దూరి రాజేష్ మరో సహా ఇంచార్జ్ ఆకుల వీరబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం రూరల్ అధ్యక్షుడు గుమ్మల రెడ్డి నాయుడు, జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ కాళ్లకూరి గోపి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, అమలాపురం టౌన్ ప్రధాన కార్యదర్శి అరిగెల తేజ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎ ఐ సి సి ది సిటీ ఆఫ్ డేవిడ్ దావీదు పురం పాస్టర్స్ కాలనీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ మండలంలోని వెంకుపాలెం గ్రామం నందు ఎ ఐ సి సి ది సిటీ ఆఫ్ డేవిడ్ దావీదు పురం పాస్టర్స్ కాలనీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ పాస్టర్స్ తన సొంత నిధులతో ఒక కాలనీ కట్టుకోవడం అభినందనీయం అని అన్నారు. కాలనీ ప్రారంభోత్సవానికి జాతీయ, రాష్ట్ర స్థాయిలో వచ్చినటువంటి క్రైస్తవ నాయకులూ నాకు పరిచయమవ్వడం సంతోషకరమని తెలిపారు. క్రావుస్తావులందరూ ఐక్యంగా ఉంటూ ముందుకు నడవాలని అన్నారు. నియోజకవర్గంలోని క్రైస్తవులకు ఎలాంటి అవసరం వచ్చిన ఏ సమయంలోనైన నా వద్దకు వస్తే ఆ సమస్యలను పరిష్కరించడానికి తన వంతు సహాయం అందిస్తానని అన్నారు. వినుకొండలో పాస్టర్లు నిర్మించుకున్న కాలనీకి మంచినీరు, విద్యుత్తు, సిమెంట్ రోడ్లు వంటి మౌలికా వసతులను కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తో పాటు జాతీయ, రాష్ట్ర, నియోజకవర్గ క్రైస్తవ సంఘాల వారు మరియు నియోజకవర్గ స్థాయి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి ఆశ్రమ ట్రస్ట్ పూజ శ్రీ హిమాలయ గురూజీ దివ్య ఆశీస్సులతో వితంరాజుపల్లిలో శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలు



వినుకొండ సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): శాంతి ఆశ్రమ ట్రస్ట్ పూజ శ్రీ హిమాలయ గురూజీ దివ్య ఆశీస్సులతో వినుకొండ శాంతి ఆశ్రమం ట్రస్ట్ సాయి బృందావనం వితంరాజుపల్లి పల్లి వద్ద వేదిక లో 10 దేవత మూర్తుల భారీ సైజ్ మట్టి విగ్రహాలను ఏర్పాటుచేసి శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలు కానీ విని ఎరగని విధంగా ఏర్పాట్లు చేశారు రెండవ రోజు నేడు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారం వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు హిమాలయ గురుజి మహా శ్రీ చక్ర కుంకుమార్చన స్వామి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇందులో భాగంగా హిమాలయ గురూజీ చేతుల మీదుగా ప్రత్యేకంగా 10 రోజులు పాటు నిర్వహించే మహా చండీ యాగంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేడు పల్నాడు జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయుల , శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు మరియు నియోజకవర్గ టిడిపి నాయకులు పివి. సురేష్, గడిపూడి. విశ్వనాథ్, హనుమంతరావు కృష్ణారెడ్డి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు మరియు ట్రస్ట్ సభ్యులు పెండ్యాల. పుల్లారావు, పెండ్యాల. మోహన్ రావు, కనిగండ్ల. కోటేశ్వరరావు, దొగి పర్తి .స్వామి, ఎన్. పాపారావు, పి. కాశి ,తాతా. రమేష్, మల్లికార్జున, పెనుగొండ. ఆంజనేయులు, వంగపల్లి. బ్రహ్మం తదితరుల్లుల్గొని దంపతులు పెద్ద ఎత్తున హోమం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

# అక్రమ వాటర్ కనెక్షన్లు తొలగింపు రంగం సిద్ధం

### పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గశ్రీను



అమలాపురం( ప్రజాపాలన): డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో గౌతమి నగర్ లో ఉన్నటువంటి 40కె.ఎల్ వాటర్ ట్యాంక్ పై గల పోస్ట్ ఆఫీస్ వీధి, గౌతమి నగర్, కంసాల మామిడి, జై భీమ్ కాలనీ మరియు అంబేద్కర్ కాలనీ ఏరియాలలో గ్రామపంచాయతీ ప్రైవేట్ ఆప్ కనెక్షన్లకు అక్రమంగా మోటర్లు, సంపులు ఏర్పాటు చేసి త్రాగు నీటిని దుర్వినియోగం చేస్తున్నారు వారి కనెక్షన్లు గుర్తించడం జరిగిందని బోడసకుర్రు పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గశ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ వాటర్ కనెక్షన్లు వాటినన్నిటిని కూడా1 సంబంధితశాఖ ఉన్నతాధికారులకు నివేదించడం జరిగిందని అధికారులు ఆదేశాలనుసారం వాటర్ ట్యాప్ కనెక్షన్ అన్నిటిని కూడా తొలగించడం జరుగుతుందని, అక్రమ కనెక్షన్లు వలన గ్రామాల్లో శివారు ప్రాంతాలకు మంచినీరు అందుక త్రాగునీటి సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. అక్రమ వాటర్ కనెక్షన్లు తొలగింపు రంగం సిద్ధం చేసినట్టు అయిన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో %జూ% ఈ ఓ (పి.ఆర్.%డ%ఆర్.డి) ఎన్. వి.వి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను,ఆర్. నాగేశ్వరరావు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులుపాల్గొనడం జరిగింది



# శ్రీలంక సింగర్ పాటకి చందమామ స్టెప్పులు!



చందమామ కాజల్ అగర్వాల్ మళ్లీ షూటింగ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ పాపాయికి జన్మనిచ్చిన కాజల్ కొన్ని నెలలు పాటు విరామం తీసుకుని మళ్లీ చెక్కు చెందరని అందంతో షూటింగ్ మొదలు పెట్టింది. ప్రస్తుతం ఆమె శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'భారతీయుడు 2' షూటింగ్లో బిజీగా ఉంది. తిరుపతిలో షూటింగ్ జరగడంతో కాజల్ టీమ్ తో జాయిన్ అయింది. ఈ సందర్భంగానే తిరుమల వెంకటేశ్వర స్వామిని సైతం దర్శించుకుంది. స్వామి ఆశీస్సులతో కాజల్ షూటింగ్ లో ఎంతో ఉత్సహంగా పాల్గొంటుంది. ఇక అమ్మడు సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. గర్భం దాల్చిన సమయంలో బేబి బంప్ ఫోటోలతో యువతలో హాట్ టాపిక్ గా మారింది. బేబి ప్రోడక్ట్ ల్ని ఎండార్స్ చేసి గర్భవతిగా ఉన్నప్పుసడు సంపాదనలో తగ్గేదేలే అని నిరూపించింది. తాజాగా అమ్మడు శ్రీలంక సింగర్ చార్ట్బస్టర్ పాట అయిన మణికే మాగే హిందీ వెర్షన్ హిట్కి కాజల్ స్టెప్పులేసి అలరించింది. ప్రమోషన్స్లో భాగంగా కాజల్ హిందీ ట్రాక్కి వెళ్లింది. ప్రస్తుతం దానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. అభిమానులు కామెంట్లు.. లైకులు.. షేర్లతో చందమామపై అభిమానం కురిపిస్తున్నారు. ఆ పాటకి చాలా మంది సెలబ్రిటీలు గ్రూవింగ్ చేసారు. నెట్టింట సంచలనమైన సాంగ్ ఇది. రాజకీయ ఉద్దండుల్ని సైతం ఆకర్షించిన సాంగ్ ఇది. కాస్త ఆలస్యమైనా? చందమామని సైతం కదిలించిన పాటగా నిలిచింది. ఇక కాజల్ సినిమాల సంగతి చూస్తే 'ఇండియన్ 2' లో నటిస్తోంది. ఈ సినిమా లో పాత్ర కోసం పురాతన యుద్ధ కళలో తర్ఫీదు పొందుతుంది. ఇటీవలే శిక్షణకు సంబంధించిన వీడియోను కూడా అభిమానులకు షేర్ చేసింది. లేటు వయసులోనూ చందమామ బాగానే శ్రమిస్తుందని ఆ వీడియో చూస్తేనే అర్ధమవుతుంది. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత రూప లావణ్యంలోనూ కొన్ని రకాల మార్పులొచ్చాయి. వాటిని తొలగించుకోవడం కోసం ఫిట్ నెస్ పరంగా కొన్ని రకాల చర్యలకు పూనుకుంది.

## 'గాడ్ ఫాదర్' కోసం బింబిసార భామ..!



మెగాస్టార్ చిరంజీవి నటించిన తాజా చిత్రం "గాడ్ ఫాదర్". ఇది మలయాళంలో బ్లాక్ బస్టర్ హిట్టైన 'లూసిఫర్' సినిమాకు అధికారిక తెలుగు రీమేక్ అనే సంగతి తెలిసిందే. కాకపోతే చిరు ఇమేజ్ – తెలుగు నేటివిటీ మరియు మెగా ఫ్యాన్స్ ని దృష్టిలో పెట్టుకొని తగినన్ని మార్పులు చేర్పులు చేశారు. నిజానికి చిరంజీవి 'లూసిఫర్' చిత్రాన్ని రీమేక్ చేస్తున్నాడనే వార్త బయటకు వచ్చినప్పుడే.. ఈ ప్రాజెక్ట్ తెలుగులో వర్క్ అవుట్ అవుతుందా అనే కామెంట్స్ వచ్చాయి. దీనికి కారణం.. ఒరిజినల్ వెర్షన్ లో కథానాయకుడి పాత్రకు హీరోయిన్ ఉండదు.. పాటలకు అవకాశం లేదు. అందులోనూ హీరో మిడిల్ ఏజ్ లో రోల్ లో కనిపిస్తాడు. ఇవన్నీ పరిగణలోకి తీసుకునే.. మెగాస్టార్ రేంజ్ కు ఈ పొలిటికల్ థ్రిల్లర్ ఎలా ఉంటుందో అని అందరూ ఆలోచించారు. దీనికి తోడు హీరోయిన్ లేకుండా చిరంజీవి నటించిన 'ఆచార్య' సినిమా డిజాస్టర్ గా నిలిచింది. దీంతో 'గాడ్ ఫాదర్' సినిమా ఎలా ఉంటుందో అని మెగా అభిమానులు కాస్త ఆందోళనకు గురయ్యారు. అయితే ఇప్పటి వరకూ వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ ని బట్టి చూస్తే.. ఫ్యాన్స్ కోసం చాలానే చేంజెస్ చేసారనిపిస్తోంది. ఒరిజినల్ లో లేని విధంగా 'తార్ మార్ తక్కర్ మార్' వంటి పార్టీ సాంగ్ ని జత చేశారు. కానీ అది సినిమాలో సెట్ కాకపోవడంతో.. రోలింగ్ టైటిల్స్ లో వెయ్యాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 'గాడ్ ఫాదర్' లో ఓ ఐటమ్ సాంగ్ ని పెట్టినట్లు సమాచారం. ఈ ప్రత్యేక గీతం కోసం స్పెషల్ సెట్ వేసి కోటిపైగానే ఖర్చు చేసారట. 'బింబిసార' సినిమాలో స్పెషల్ సాంగ్ లో ఆడిపాడిన వారినా హుస్సేన్.. 'గాడ్ ఫాదర్' ఐటెమ్ భామగా కనిపించనుందని టాక్. ఇకపోతే ఈ ప్రత్యేక పాటలో చిరంజీవి భాగం అవుతాడు కానీ.. ఐటమ్ బ్యూటీతో కలిసి స్టెప్పులు వేసే అవకాశం లేదు. ఎందుకంటే ఇది విలన్ డెన్ లో వచ్చే పాట. చిరు ని కేవలం ఇంటర్ కట్స్ లో మాత్రమే చూపిస్తారని తెలుస్తోంది. వాస్తవానికి ఒరిజినల్ లోనూ 'రాఫ్తారా' అని స్పెషల్ సాంగ్ ఉంది. మరి తెలుగులో దీన్ని ఏవిధంగా చూపిస్తారో చూడాలి. కాగా 'గాడ్ ఫాదర్' సినిమాలో బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ కీలక పాత్ర పోషించారు. నయనతార – సత్యదేవ్ ఇతర ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. ఎస్ఎస్ థమన్ సంగీతం సమకూర్చగా.. నీరవ్ షా సినిమాటోగ్రఫీ అందించనున్నారు. సురేష్ సెల్వరాజన్ ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరించారు. దసరా సందర్భంగా అక్టోబర్ 5న గాడ్ ఫాదర్ విడుదల కాబోతోంది. ఇప్పటికే సెన్సార్ కూడా పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో మేకర్స్ జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. ఇందులో భాగంగా రేపు అనంతపురంలోని జేఎన్టీయూ గ్రౌండ్స్ లో గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ప్లాన్ చేశారు. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్ మరియు సూపర్ గుడ్ ఫిలింస్ బ్యానర్స్ పై ఆర్బీ చౌదరి – ఎన్వీ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. తెలుగుతో పాటుగా హిందీ మరియు మలయాళ బాషల్లో 'గాడ్ ఫాదర్' సినిమాని విడుదల చేయనున్నారు.

## 'ది ఘోస్ట్' పిల్లలకు కూడా..!




నాగార్జున.. ప్రవీణ్ సత్తార్ కాంబినేషన్ లో రూపొందిన ది ఘోస్ట్ సినిమా దసరా సందర్భంగా అక్టోబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉంది. ప్రమోషన్ కార్యక్రమాలు కూడా జోరుగా సాగుతున్నాయి. ఇటీవలే ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించి సినిమాకు భారీగా అంచనాలు పెంచి జనాల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇక ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ది ఘోస్ట్ టైటిల్ మరియు ఇటీవల వచ్చిన ప్రమోషనల్ స్టఫ్ అన్నీ చూస్తూ ఉంటే ఇది ఒక యాక్షన్ సినిమా అని.. ఫ్యామిలీ ఆడియన్స్ కి కనెక్ట్ అవ్వక పోవచ్చు అనే అభిప్రాయంతో కొందరు ఉన్నారు. అందుకే ఈ సినిమా అన్ని వర్గాల వారు చూసి నచ్చే విధంగా ఉంటుందని చిత్ర యూనిట్ సభ్యులు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా పిల్లల కోసం అన్నట్లుగా కొన్ని సన్నివేశాలు ఉంటాయని అంటున్నారు. ది ఘోస్ట్ సినిమాలో హాలీవుడ్ సూపర్ మ్యాన్.. హిట్ మ్యాన్ సినిమాల తరహాలో కొన్ని వీఎఫ్ఎక్స్ షాట్స్.. సన్నివేశాలు ఉంటాయి. ఆ సన్నివేశాలు పిల్లలకు అమితంగా నచ్చుతాయి అంటూ చిత్ర యూనిట్ సభ్యులు చాలా నమ్మకంతో చెబుతున్నారు. సినిమాలోని దాదాపుగా 50 శాతం సన్నివేశాల్లో వీఎఫ్ఎక్స్ వర్క్ ఉండటం వల్ల విజువల్ వండర్ అన్నట్లుగా ది ఘోస్ట్ ఉంటుందట. సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు శృతి మించకుండా కథ మరియు స్క్రీన్ ప్లే కు అనుసారంగానే ఉంటాయని.. పిల్లలు కూడా చూసే విధంగా సెన్సార్ సర్టిఫికెట్ కోసం యూనిట్ సభ్యులు ప్లాన్ చేస్తున్నారు.

## జిటల్ ప్రీమియర్ కి సిద్ధమైన "రంగ రంగ వైభవంగా"




మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్ మరియు కేతిక శర్మ హీరో హీరోయిన్ లుగా నటించిన రంగ రంగ వైభవంగా సెప్టెంబర్ 2, 2022 న థియేటర్లలో విడుదలైంది. గిరీశయ్య దర్శకత్వం వహించిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ప్రేక్షకుల నుండి మిశ్రమ స్పందనలను అందుకుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో వసూళ్ళను సాధించలేదు. లేటెస్ట్ న్యూస్ ఏమిటంటే, ఈ చిత్రం అక్టోబర్ 2, 2022 న నెట్ఫ్లిక్స్ లో డిజిటల్ ప్రీమియర్ గా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధం అవుతోంది. థియేటర్లలో సినిమా ను మిస్ అయిన వారు వచ్చే నెల నుండి నెట్ఫ్లిక్స్ లో చూడవచ్చు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ పై తెరకెక్కిన ఈ సినిమాలో నవీన్ చంద్ర, సుబ్బరాజు, నరేష్, ప్రభు తదితరులు కీలక పాత్రల్లో నటించడం జరిగింది. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. ఈ చిత్రం డిజిటల్ ప్రీమియర్ గా ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

## సత్యదేవ్ కెరీర్ టర్నింగ్ ఛాన్సెస్ ఇవి!



ట్యాలెంటెడ్ నటుడు సత్యదేవ్ గురించి పరిచయం అవసరంలేదు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చి తనకంటూ ఓ ఐడెంటిటీని క్రియేట్ చేసుకున్న నటుడు. సహాయ పాత్రల్లో మెప్పిస్తూ రేర్ గా తనే ప్రధాన పాత్రల్లో కొన్ని సినిమాలు కూడా చేసాడు. ముఖ్యంగా బ్లఫ్ మాస్టర్ అతనికి మంచి గుర్తింపు తీసుకొచ్చింది. సినిమా కమర్శియల్ గా వర్కౌట్ కాకపోయినా నటుడిగా మంచి పేరు తీసు కొచ్చింది. ఇంకా 'గుర్తుందా శీతాకాలం' లాంటి సినిమాలో తమన్నాతోనే రొమాన్స్ చేస్తున్నాడు. ఈ సినిమా ఇప్పటికే రిలీజ్ కావాల్సి ఉంది. కానీ అనివార్య కారణాల వల్ల డిలే అవుతుంది. అలాగే' కృష్ణమ్మ' అనే మరో సినిమా కూడా చేస్తున్నాడు. ఈ రెండు సత్యదేవ్కి కలిసొస్తాయా? లేదా ? అన్నది ఇప్పుడే చెప్పలేంగానీ...యువ నటుడి ఖాతాలో రెండు భారీ బడ్జెట్ చిత్రాలైతే ఉన్నాయి. అవే 'గాడ్ ఫాదర్'.. బాలీవుడ్ లో లాంచ్ అవుతోన్న 'రామ్ సేతు'. ఈ రెండు సినిమాల్లో సత్యదేవ్ కీలక పాత్రలు పోషిస్తున్నాడు. గాడ్ ఫాదర్ లో నయనతార భర్త పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. పేరుకే భర్త కానీ ఆ పాత్రలో భారీ మాసిజాన్ని కట్టబెట్టినట్లు తెలుస్తోంది. కొన్ని సీన్లలో ఏకంగా మెగాస్టార్ నే ఎదిరించే డైలాగులకు మంచి పేరొస్తుందని టాక్ ఉంది. టాలీవుడ్ లో ఇప్పటివరకూ సత్యదేవ్ కి ఇలాంటి రోల్ పడలేదు. ఇప్పుడా ఛాన్స్ ముంగిట ఉన్న నేపథ్యంలో నటుడి కెరీర్ గ్రాఫ్ అమాంతం పెరుగుతుందని టాక్ వినిపిస్తుంది. అలాగే బాలీవుడ్ లో అక్షయ్ కుమార్ కథానాయకుడిగా నటిస్తోన్న 'రామ్ సేతు'లోనూ కీలక పాత్ర పోషిస్తున్నాడు. అక్షయ్ వెన్నంటే ఉండే ఓ ముఖ్యమైన పాజిటివ్ పాత్రను సత్యదేవ్ కి ఇచ్చినట్లు సమాచారం. ఈ పాత్ర గనుక వర్కౌట్ అయితే బాలీవుడ్ లో సత్యదేవ్కి మంచి అవకాశాలు వస్తాయని ఊహాగానాలు తెరపైకి వస్తున్నాయి. నటన పరంగా తనదైన సహజత్వంతో కనెక్ట్ అవ్వడానికి ఛాన్సెస్ ఉన్నాయి.

## డీజే టిల్లు 2 అఫిషియల్ అప్డేట్..!



సిద్దు జొన్నలగడ్డ హీరోగా నేహా శెట్టి హీరోయిన్ గా వచ్చిన డీజే టిల్లు సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. చిన్న సినిమా వచ్చి పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్న డిజే టిల్లు కి సీక్వెల్ ఉంటుందని సినిమాలోనే హింట్ ఇచ్చారు. సినిమాకు మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో వెంటనే సీక్వెల్ ని ప్రకటించారు. సీక్వెల్ విషయమై చాలా రోజులుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మొదటి పార్ట్ కి దర్శకత్వం వహించిన విమల్ కృష్ణ సీక్వెల్ కి వర్క్ చేయడం లేదని ముందే అధికారికంగా ప్రకటన వచ్చింది. స్క్రిప్ట్ ను స్వయంగా సిద్దు రెడీ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. మరి దర్శకత్వం ఎవరు అంటూ నిన్నటి వరకు కూడా చర్చ జరిగింది. ఎట్టకేలకు ఈ సీక్వెల్ కి మల్లిక్ రామ్ దర్శకత్వం వహించబోతున్నట్లుగా క్లారిటీ వచ్చింది. సిద్దు జొన్నలగడ్డ మొదటి పార్ట్ కి ఏమాత్రం తగ్గకుండా రెండవ పార్ట్ ఉంటుందనే నమ్మకంను సన్నిహితుల వద్ద వ్యక్తం చేశాడట. సినిమా స్క్రిప్ట్ విషయంలో కాస్త ఎక్కువ సమయం తీసుకున్న చిత్ర యూనిట్ సభ్యులు ఎట్టకేలకు నిన్న రాత్రి నుండి షూటింగ్ ని ప్రారంభించారు. మొదటి షెడ్యూల్ ను రెండు వారాల పాటు హైదరాబాద్ లో నిర్వహించబోతున్నారు. డీజే టిల్లు 2 సినిమా లో హీరోయిన్ ఎవరు అనే విషయమై క్లారిటీ రాలేదు. రాధిక పాత్ర కొనసాగుతుందా లేదా అనేది కూడా ఇంకా స్పష్టత లేదు. రాధిక పాత్ర కొనసాగితే నేహా శెట్టిని కంటిన్యూ చేస్తారా లేదంటే మరో హీరోయిన్ కి డీజే టిల్లు 2 లో ఛాన్స్ ఇవ్వబోతున్నారా అనే విషయమై స్పష్టత రావాల్సి ఉంది. శ్రీ లీలా మరియు అనుపమ పరమేశ్వరన్ ల పేర్లు ప్రచారం జరిగాయి కానీ అధికారికంగా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. కేవలం డీజే టిల్లు 2 షూటింగ్ ప్రారంభం అయ్యింది అనే విషయంలోనే స్పష్టత ఇచ్చారు. సినిమాకు సంబంధించిన మరిన్ని విషయాలు త్వరలో వెల్లడయ్యే అవకాశం ఉంది. సితార వారు నిర్మిస్తున్న ఈ సీక్వెల్ మరీ ఆలస్యం చేయకుండా వచ్చే ఏడాది సమ్మర్ లో విడుదల చేసే అవకాశం ఉంది.

## హృతిక్ ..రణవీర్ మధ్య వార్ తప్పదా?



'బ్రహ్మాస్త్ర' మొదటి భాగం సక్సెస్ అయినా? కాకపోయినా? రెండవ భాగం మాత్రం కచ్చితంగా తీసి తీరుతామని మొదటి భాగం రిలీజ్ కి ముందు దర్శకుడు ఆయాన్ ముఖర్జీ ప్రకటించారు. ఆ సినిమా సక్సెస్ తో మాకెలాంటి సంబంధం లేదు. రెండవ భాగం మాత్రం తెరకెక్కడం ఖాయ అన్న ఎంతో కాన్ఫిడెంట్ గా చెప్పారు. ఇప్పుడా మాటను ఆయాన్ నిలబెట్టుకుంటున్నారు. మొదటి భాగానికి 400 కోట్లు బడ్జెట్ కేటాయించి నిర్మించినా.. బాక్సాఫీస్ వద్ద 200 కోట్ల నష్టం వచ్చినా డోంట్ కేర్ అంటూ ముందుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో రెండవ భాగంలో హీరో పాత్రను ఎవరు పోషిస్తారు? అన్నది ఇప్పటికే ఆసక్తికరంగా మారింది. ఇప్పటకే రణవీర్ సింగ్ పేరు తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ రేసులో బాలీవుడ్ గ్రీకు వీరుడు హృతిక్ రోషన్ కూడా నిలిచారు. ప్రస్తుతం హృతిక్ విక్రమ్ వేద ప్రమోషన్ లో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగానే దేవ్ పాత్ర కోసం తనని సంప్రదిస్తున్నట్లు గా లీకులందించారు. ఈ నేపథ్యంలో బ్రహస్మ-2 కోసం రణవీర్..హృతిక్ మధ్య గట్టిపోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. బాలీవుడ్ లో ఇద్దరు స్టార్ హీరోలే. హృతిక్ రేంజ్ కి రణవీర్ ఇప్పుడిప్పుడే చేరుతున్నాడు. మరి మేకర్స్ రణవీర్ కి ఛాన్స్ ఇస్తారా? హృతిక్ ని తీసుకుంటారా? అన్నది చూడాలి. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఏడాది చివర్లో వచ్చే అవకాశం ఉంది. పార్ట్ 2 స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ ఇప్పటికే ధృవీకరించారు. షూటింగ్ వీలైనంత త్వరంగా ప్రారంభించాలని చూస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో 2025 చివరి నాటికి పార్ట్ 2ని విడుదల చేయడానికి మేకర్స్ ఆసక్తిగా చూపిస్తున్నారు. అలాగే రెండవ భాగం కోసం బడ్జెట్ భారీగానే కేటాయిస్తున్నట్లు సమాచారం. మొదటి భాగాన్ని మించి అంటే 400 కోట్ల రూపాయల బడ్జటె ని మించి రెండవ భాగానిక ఇకేటాయించనున్నారు. సినిమాలో కాస్టింగ్ ని బట్టి బడ్జెట్ పెరగడమా? తగ్గడమా? అన్నది డిసైడ్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. ఇంకా పలువురు బాలీవుడ్ నటీనటులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. స్టార్ స్టూడియోస్తో కలిసి కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్ బ్రహ్మాస్త్ర రెండవ విడతను నిర్మించనున్నారు. బాలీవుడ్ సైతం ఇప్పుడిప్పుడే సౌత్ మార్కెట్ పై కన్నేస్తుంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com